## పోలింగ్ ప్రకియకు ఏర్పాట్లు : కలెక్టర్



**ఖమ్మం, నవంబర్ 26(మనం బ్యూరో):** పోలింగ్ ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, ఏఎస్డి జాబితా, మార్కెడ్ కాపీ ల తయారు, రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ల కొరకు ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ప్రక్రియ పూర్తికి అధికారులకు, కలెక్టర్ సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

సోమవారం | 27 | నవంబర్ | 2023 | పేజీలు : 12


# కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోంది....



- బిఆర్ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవు
- వ్యవసాయ పారిశ్రామికంగా మధిరను అభివృద్ధి చేస్తా
- సీఎల్పీ నేత, కాంగ్రెస్ మధిర అభ్యర్థి భట్టి విక్రమార్క
- మీ గుండెల్లో ఉన్న భట్టి విక్రమార్కను గెలిపించండి
- మధిర బైక్ ర్యాలీలో తుమ్మల, పొంగులేటి పిలుపు

**మధిర,నవంబర్26(మనం న్యూస్):** బిఆర్ఎస్ నోట్ల కట్టల సంచులు కాంగ్రెస్ విజయాన్ని ఆపలేవని, డిసెంబర్ 3న వెలువడి ఫలితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నదని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. మధిర పట్టణంలోని డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. అంతకుముందుసీఎల్పీ నేత భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ మధిర నియోజకవర్గంలో ఆదివారం జరిగిన బైక్ ర్యాలీలో వారు పాల్గొన్నారు. సత్తుపల్లి నుంచి ప్రారంభమై వచ్చిన బైక్ ర్యాలీ ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపారం గ్రామంలో మధిర నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. వేలాది వాహనాలతో బైక్ ర్యాలీ గుంటుపల్లి గోపారం నుంచి బనిగండ్లపాడు, ఎర్రుపాలెం, మీనవోలు, దెందుకూరు, మధిర, ఆత్కూరు క్రాస్ రోడ్డు, ఆత్కూరు, కలకోట సిరిపురం గ్రామాల మీదుగా బోనకల్ క్రాస్ రోడ్డు చేరుకొని అక్కడినుంచి వైరా నియోజకవర్గంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో జరిగిన ప్రచార సభల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాబలాన్ని నమ్ముకుంటే బిఆర్ఎస్ పాలకులు ఎన్నికల్లో నోట్ల కట్టల సంచులను నమ్ముకుని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. పది సంవత్సరాలుగా ప్రజల సంపదను దోపిడీ చేసిన బిఆర్ఎస్ పాలకులు ఈ ఎన్నికల్లో డబ్బులను వెదజల్లి మరో ఐదు సంవత్సరాలు దోపిడీ చేయాలని చూస్తున్నారని, వారి ఆటలకు ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కళ్లెం వేయాలని కోరారు. వ్యవసాయం పారిశ్రామికంగా మధిరను అభివృద్ధి చేస్తా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మధిర నియోజకవర్గాన్ని వ్యవసాయం పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఇక్కడ యువతకు ఉపాధికి పెద్దపీట వేస్తానని భట్టి విక్రమార్క తెలిపారు. మధిర ప్రజల ఓటు అభివృద్ధికి ఉపయోగపడాలన్నారు. మధిరను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసుకోవడంతో పాటు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు తీసుకువచ్చి పరిశ్రమలు నెలకొల్పుతానని చెప్పారు, విద్య వైద్య సంస్థలను ఏర్పాటు 2లో..



## సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు...

- బీఆర్ఎస్ దించే నాయకుడు లేడు..
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు తెలంగాణలోనే ...
- బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది
- నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి...
- పినపాక బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు

వివరాలు 10లో..

## యాదవులు ఇచ్చిన మాట తప్పరు....

- వారెంత కమిట్మెంట్ తో ఉంటారో నేనంతే....
- వారి అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాం
- ఖమ్మంలో పువ్వాడను గెలిపించాలి
- యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ నామ ఆత్మీయ మాటలు



**ఖమ్మం, నవంబర్ 26(మనం బ్యూరో):** ఏదైనా విషయంలో యాదవ కులస్తులు ఒక మాటిస్తే వెనక్కిపోరు..వారెంత కమిట్మెంట్ తో ఉంటారో నేనలాగే ఉంటా...యాదవుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారు.. మీరెంత కమిట్మెంట్ తో ఉంటారో మేమంతే కమిట్మెంట్ తో ఉన్నాం.. యాదవుల కమ్యూనిటీ ఒక మాటిస్తే దానికి ఎంతో కట్టుబడి ఉంటారు...వారి అభివృద్ధి విషయంలో కూడా తానంతే కమిట్మెంట్ తో ఉన్నానని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో అఖిల భారత యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం యాదవ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించి, పువ్వాడ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ నా కూతురు చదువుకు నేను డోనేషన్ కట్టలేదు.. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి బాధ్యతతో చిత్తారు శ్రీహరి యాదవ్ కోరిక మేరకు ఆయన కూతురును డాక్టర్ చదివించేందుకు నా సొంత డబ్బులు రూ.20 లక్షలు కట్టి డాక్టర్ చదివించానని గుర్తు చేశారు. ఇప్పుడు ఆమె ఉన్నతస్థానంలో ఉన్నారని చెప్పారు. యాదవ కమ్యూనిటీ భవనానికి హైదరాబాద్ లోనే కాకుండా ఖమ్మం లో కూడా స్థలం, నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అప్పట్లో కూరాకుల నాగభూషణం పదవి విషయంలో సీఎం కేసీఆర్ని ఎంతగానో ఒప్పించామని గుర్తు చేశారు.. వచ్చే ఎన్నికల్లో పువ్వాడను మంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బూత్ లో ఎంత మెజార్టీ తీసుకువస్తారో తాను ప్రత్యేకించి, పరిశీలిస్తానని, కేసీఆర్ వద్ద గౌరవం పెంచాలని పేర్కొన్నారు. యాదవులంతా సమైఖ్యంగా పువ్వాడ అజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి ప్రదాత కేసీఆర్ కు 2లో..

# అంబేద్కర్ వాదాన్ని బలంగా నమ్మా...

## బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 26(మనం బ్యూరో):** ఖమ్మం నగరం 41వ డివిజన్ జమ్మిబండ లో సామాజిక ఉద్యమ నేత లింగాల రవి కుమార్ అధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. నేను కూడా సమసమాజం బాగుండాలని భావించా. అట్టడుగు వర్గాలు బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం జరగాలని, అంబేద్కర్ వాదాన్ని బలంగా నమ్మినవాన్ని కాబట్టి ఖమ్మం జడ్పీ సెంటర్లో పాత విగ్రహం సరిగ్గా లేదని భావించి పాత విగ్రహం స్థానంలో 14 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆనాడు నేను మంత్రి గా వుండి అంబేద్కర్ పుట్టినరోజు నాడు ఏర్పాటు చేయించానన్నారు. అద్భుతంగా అంబేద్కర్ విగ్రహం చుట్టూ లైటింగ్ పెట్టించినట్లు తెలిపారు. జడ్పీ సెంటర్ ప్రాంతాన్ని అంబేద్కర్ సెంటర్ గా నామకరణం చేయించి నా చిత్తశుద్ధి ఏంటో నిరూపించుకున్నాన న్నారు. సిఎం కెసిఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయించి నూతన సెక్రటేరియట్ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ గా నామకరణం చేసి కెసిఆర్ తన చిత్తశుద్ధిని చాటుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు పీడిత తాడిత ప్రజల హక్కుల కోసం, పోరాటం చేసిన అంబేద్కర్ సేవలను గుర్తించి ఆనాటి మొట్టమొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ మంత్రిని చేశారు. మన దేశంలో జరిగే పరిణామాలు అంబేద్కర్ ముందుగానే ఊహించారు. ఈ అసమానతలను రూపుమాపాలంటే, పీడిత తాడిత ప్రజలు, సమాజంలో అట్టడుగున ఉన్న వారికి, పేదరికంలో మగ్గుతున్న వారిని పైకి తీసుకురావాలంటే రిజర్వేషన్లు అమలు చేస్తే తప్పితే దేశంలో ఈ సమస్య పరిష్కారం కాదు అని ఆనాడే భావించిన మహోన్నతుడు అంబేద్కర్ అని అన్నారు. ఉన్నత వర్గాలకు, లేని వారికి అంతరాన్ని తగ్గించాలంటే రిజర్వేషన్లు వుండాల్సిందే అని, రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కాలంటే రాజ్యాంగం రాయడం అవసరం అని భావించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించారని, దీని వల్ల దళిత, గిరిజన, బీసీ, మైనార్టీలకు అవకాశాలు లభించాయన్నారు. గొంతు కోయడంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్నంత చరిత్ర ఏ పార్టీకి లేదు... పేదరికంను కాంగ్రెస్ పార్టీ నిర్మూలించ లేకపోయిందన్నారు. అలాంటి పార్టీ ని ప్రజలు నమ్మరు. ఇప్పుడు దేశానికి పట్టిన శని కాంగ్రెస్ పార్టీ అని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. సమావేశంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, అమరగాని వెంకన్న, ముడుసు జకొబ్ ప్రతాప్, దామల్ల సత్యనారాయణ, యర్రా గంగాధర్, కె బిక్షం, అబ్బూరి శ్రీకాంత్, కొప్పుల రామారావు, తప్పెట భాస్కర్ రావు, నల్లపు రమేష్, ఏసుదాస్, లుర్ధు, జార్జి, పేతురు, జు.విజయ్, అరివికట్ల పుల్లయ్య, రెంటాల శ్రీను, ఆనంద్ కుమార్, వెంకటేశ్వర్లు, వేణు, పి సురేందర్, ఉన్నారు.

# రఘునాథపాలెంలో పువ్వాడ రోడ్ షో



**రఘునాథపాలెం, నవంబర్ 26(మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా రఘునాథపాలెం లో బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. రఘునాథపాలెం మండలంలో ఎస్సీ, ఎస్టీ కాలనీలను మోడల్ కాలనీగా తీర్చిదిద్దాను.. తండాలను గ్రామ పంచాయతీగా చేసిన కాబట్టి ఈరోజు నన్ను ఇంతగా ఆదరించినందుకు కృతగ్నుడిన్నారు. మన కళ్ళ ముందు కనబడుతున్న అభివృద్ధిని చూస్తుంటే రఘునాథపాలెం మండలానికి అభివృద్ధి కోసం కేసీఆర్ డబ్బులు ఇచ్చారు. ఈ ప్రాంతానికి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ డబ్బులు ఇవ్వలే..రఘునాథపాలెం మండలానికి చేసిన అభివృద్ధిని పరిశీలిస్తే మీసం మేలేసే విధంగా గర్వంగా ఉందన్నారు. రఘునాథపాలెం మండలానికి పేరు పెట్టినందుకు నాకు ఎంతగానో సంతృప్తి ఉంది...ఒక ఆయన ఏమో కేసీఆర్ కు వెన్ను పోటు పొడిసిండు.. ఇంకోకాయనేమో నన్ను, మద్దినేని వెంకట రమణకు వెన్నుపోటు పొడిసిండు..వారందరికీ తగిన బుద్ధి చెప్పాలి. వచ్చే ఎన్నికల్లో మన బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే విధంగా పని చేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డాక్టర్స్, మెడికల్ ప్రతినిధులతో పువ్వాడ ఆత్మీయ సమ్మేళనం..

**ఖమ్మం, నవంబర్ 26(మనం న్యూస్):** ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో డాక్టర్లు, మెడికల్ ప్రతినిధులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హాజరై మాట్లాడారు. నగరంలోని ఎస్.పి ఆఫీస్ రోడ్ ప్రముఖ డాక్టర్లు, వివిధ ఫార్మా కంపెనీల మెడికల్ ప్రతినిధులు పాల్గొని పువ్వాడ అజయ్ కుమార్‌కి పూర్తి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్లకు, రిప్రెజెంటేటివ్స్ కు గత పది సంవత్సరాలుగా అండగా వున్నాను. ఇక ముందు కూడా నా పూర్తి సహకారం అందిస్తానని చెప్పారు. ముఖ్యంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి సొంత జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టుకునెందుకు రూ.3 లక్షలు మంజూరు చేస్తామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇండ్ల స్థలాలు లేని వారికి ప్రభుత్వం ద్వారా జాగా ఇచ్చి గృహలక్ష్మి పథకం మంజూరు చేసి ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. అదే విధంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ మీటింగ్ హాల్ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి అజయ్ అన్న కి మధ్య ఒక వారధి లాగా ఉంటానని, అజయ్ అన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో డా. కవిత, డా.రఘు, డా.చందన, డా.మోనిషా, డా.సౌమ్య, డా.సూర్య మిత్ర, డా.రెహన, డా.వెంకట్ క్రాంతి, మెడికల్ రిప్రజెంటేటివ్స్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వ పరిమళం ..

## ఎంపీ నామ కళ్లెదుటే రోడ్డు ప్రమాదం...
## చలించి, తక్షణమే తన స్వంత వాహనంలో
## క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలింపు
## నామ చొరవతో తప్పిన ప్రాణాపాయం



**ఖమ్మం, నవంబర్ 26(మనం బ్యూరో):** ఎంపీ నామ నాగేశ్వరరావులో మానవత్వం మరోసారి పరిమళించింది. తన కళ్లెదుటే జరిగిన రోడ్డు ప్రమాదానికి చలించిపోయారు. ఉన్న ఫలంగా వెంటనే తను ఉన్న వాహనాన్ని దిగి, అందులో క్షతగాత్రుడిని ఎక్కించి, ఆస్పత్రికి తరలించి, మానవత్వం చూపించిన మెట్టైన సత్తా ఉన్న రాజకీయ నాయకుడుగా మరోసారి నామ నాగేశ్వరరావు నిరూపించుకున్నారు.

ఎన్నికల ప్రచారాన్ని పురష్కరించుకుని ఎంపీ నామ ఆదివారం ఉదయం ఖమ్మం నుండి మధిర వెళ్తున్న క్రమంలో వైరా పాత సెంటర్ లో ఒక వ్యక్తి టూవీలర్ నడుపుకుంటూ వెళ్తూ ఆకస్మికంగా రోడ్డుపై వాహనంతో సహా కిందపడి, గాయపడ్డారు... అటుగా వెళ్తున్న ఎంపీ నామ తక్షణమే స్పందించి తన స్వంత వాహనం లో క్షతగాత్రుడిని ఎక్కించి, తన సిబ్బందిని పంపించి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఏమాత్రం ఆలస్యమైనా ఇబ్బంది ఏర్పడేది. క్షతగాత్రుడు పొన్నం అప్పారావుది కొణిజర్ల మండలం వాస్తవ్యుడని తెలిసింది..స్థానికులు , బాధిత కుటుంబ సభ్యులు నామ స్పందించిన తీరుకు, మానవత్వానికి అభినందనలు తెలిపి, కృతజ్ఞతలు కూడా తెలపడం గమనార్హం..

# జిల్లాకు అదనపు కేంద్ర బలగాలు



**ఖమ్మం, నవంబర్ 26(మనం బ్యూరో):** ప్రశాంత వాతావరణం, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అదనపు కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసేందుకు క్షేత్రస్థాయి నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లాకు చేరుకున్న అదనపు కేంద్ర సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు నిమిత్తం మోహరింపుతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నార

# కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోంది..

(మొదటి పేజీ తరువాయి)

చేస్తానని వెల్లడించారు. మధిరకు నిధులను వరదలా పారించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో మధిర క్రియాశీలక పాత్ర పోషిస్తుందని ఆ భూమిక పోషించే వారికి ఓట్లు వేయాలన్నారు.

**భట్టిని గెలిపించండి: తుమ్మల**

రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో కీలకం కానున్న మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్కను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు మార్పుకు నాంది కావాలన్నారు. మార్పు కావాలి కాంగ్రెస్ రావాలని అన్నారు.

**మీ గుండెల్లో ఉన్న భట్టిని గెలిపించండి: పొంగులేటి**

మధిర ప్రజల గుండెల్లో ఉన్న సిఎల్పీ నేత కాంగ్రెస్ అభ్యర్థి బట్టి భట్టి విక్రమార్క చెయ్యి గుర్తుపైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పిలుపు ఇచ్చారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ సంపద కేసీఆర్ కుటుంబం పాలైందన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలను అడియాసలు చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఇంటికి పంపి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. డిసెంబర్ 9న ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం మహోత్సవానికి పెద్ద ఎత్తున మధుర ప్రజలు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారమైన తర్వాత ఆరు గ్యారెంటీల హామీల అమలుకు తొలి క్యాబినెట్ అక్కడే జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా 100 రోజుల్లో అమలుచేసి చూపిస్తామని చెప్పారు.

# యాదవులు ఇచ్చిన మాట...

(మొదటి పేజీ తరువాయి)

అండగా నిలబడి, ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్, చిత్తారు శ్రీహరి యాదవ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు భూచక్రం, పగడాల నాగరాజు, బాలరాజు, భిక్షం, సుగుణారావు, శ్రీరాములు, లింగయ్య, కోటయ్య, ప్రభాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు, మధు, వెంకన్న, కుటుంబరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ , బిజెపి అభ్యర్థులను ఓడించండి, ఫాసిస్టు వ్యతిరేక శక్తులను గెలిపించండి

### ప్రజాపం దా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వరావు. రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్య పిలుపు

**తిరుమలాయపాలెం నవంబర్ 26 మనం న్యూస్ :** రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మతోన్మాద, పార్టీలను ఓడించాలని ఫాసిస్టు నిరంకుశ అవినీతి శక్తుల కలయిక బిజెపి, బిఆర్ఎస్ ,ఎంఐఎంల బంధం తెలంగాణ ఎన్నికల లో కొనసాగుతున్న తరుణంలో వారందరినీ ఓడించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలపై ఉందని సిపిఐ ఎంఎల్ ప్రజాపం దా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గోకనపల్లి వెంకటేశ్వరరావు. ప్రజాపందా రాష్ట్ర నాయకులు గుర్రం అచ్చయ్యలు పిలుపునిచ్చారు. ఈరోజు తెట్టెలపాడు గ్రామంలో జరిగిన ఎన్నికల జనరల్ బాడీ లో పాల్గొన్న వెంకటేశ్వరరావు అచ్చయ్య పై విధంగా అన్నారు. ఈ జనరల్ బాడీకి సిపిఐ ఎంఎల్ ప్రజాపంద తెట్టెలపాడు గ్రామ కార్యదర్శి అంగడి నరేంద్ర అధ్యక్షతన జరిగినది. అవినీతి నిరంకుశ టిఆర్ఎస్ బిజెపిలను సయ్యాటలాడుతున్న ఎంఐఎంలను ఓడించాలని. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధ్యాయ విషయంలో మరింత దారుణంగా వ్యవహరిస్తున్నారని ఖాళీలు నింపలేదు నోటిఫికేషన్లు పరీక్షలు వాటి లీకేజీలు పేపర్లు అమ్ముకోవడం పరీక్షల రద్దుకుతో నిరుద్యోగుల ఆశలపై నిప్పులు పోశారని చెకోర వ క్షుం ల్లా గా ఎదురుచూస్తున్న వారికి పెను నిరాశ ఎదురయిందని కేజీ టు పీజీ విద్య అర్హ కెక్కిందని రేయంబర్స్మెంట్ స్కాలర్షిప్లు మూడేళ్లుగా




సతమాత పరిస్థితి యువకుల్లో ఉన్నదని అన్నారు. 10 సంవత్సరాలలో అవినీతి బాగా పెరిగిందని ఎమ్మెల్యేలు వారి అనుచరులు ప్రభుత్వ భూములను ప్రైవేటు వారి భూములను కబ్జాలు చేస్తూ దండాలు పెత్తందారితనం పెరిగాయని టిఆర్ఎస్ కండువా కప్పుకున్న వారికే జెండా పట్టిన వాడికి పథకాలు అంటూ పబ్లిక్ గా మాట్లాడుతున్న ప్రజలను ప్రలోభాల గురి చేస్తూ ఇది టిఆర్ఎస్ ఓటర్ల ప్రభుత్వము రాష్ట్ర ప్రజల ప్రభుత్వం అని వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో మిగిలిన చోట్ల బీజేపీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఆశిస్తూ నిరంకుశ మతోన్మాద విధానాలను తిరస్కరిస్తూ వారిని ఓడించాలని వారిని ఓడించగలిగే సమీప ప్రత్యర్థిని ఎంచుకోవాలని వారిని గెలిపించాలని వెంకటేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ పాలేరు డివిజన్ కార్యదర్శి జిల్లా నాయకుడు బందెల వెంకయ్య. ప్రజాపంద జిల్లా నాయకులు రేపాకుల శివలింగం. కమ్మ కోమటి నాగేశ్వరరావు. పుసులూరి పుల్లయ్య. తిమ్మిడి హనుమంతరావు. గొడుగు విజయ్ .ప్రజాపంథా తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు. సర్పంచి పుసులూరి మంజుల గిరిబాబు. ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు. బిల్లగిరి వెంకటేశ్వర్లు. మాజీ సర్పంచి బింగి లింగయ్య. తుపాకుల నాగేశ్వరరావు. సైదులు. బొమ్మగాని వెంకన్న. గొడుగు ముత్తమ్మ. భారతమ్మ. రజిని. తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో దూసుకుపోతున్న బిఎస్పి

### - మొదటి గుర్తు కావటంతో గెలుపు మాదే - బిఎస్పి అధ్యక్షులు దుంపల సాయిచరణ్

**కూసుమంచి , నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** పాలేరు నియోజకవర్గంలో బిఎస్పి పార్టీ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతుంది అని బి ఎస్పి ఎస్ పి అధ్యక్షులు దుంపల సాయి చరణ్ అన్నారు, గట్టుసింగారం, కూసుమంచి ,పాలేరు ,నాయకను గూడెం ,మల్లేపల్లి ,చింతల తండా, చేగమ్మ ,ముత్యాల గూడెం ,పోచారం, కిష్టాపురం ,లోకే తండా ,గోకియాతండా ,తదితర గ్రామాల్లో పాలేరు నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి అల్లిక వెంకటేశ్వరరావు పాటు తిరుగుతూ , విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో వారు మాట్లాడుతూ, ఈనెల 30వ తారీఖు నాడు జరిగే ఎన్నికల్లో , బ్యాలెట్ పేపర్లో మొదటి ప్రాధాన్యత ఓటు బిఎస్పీ పార్టీ ఎన్నికల గుర్తు ఏనుగు గుర్తుతు ఉండటంతో





ప్రజలందరూ ఎలాంటి కన్ఫ్యూజన్ కాకుండా, మొట్టమొదటి ఓటు ఏనుగు గుర్తుపై వేస్తారు కనుక గెలుస్తామని తమ యొక్క దీమాని వ్యక్తం చేశారు, పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం పాలేరులో దూసుకుపోతున్న బీఎస్పీ విముక్తి యాత్రలో భాగంగా పాలేరులో పిల్లలు పెద్దలు మహిళలు అందరు కూడా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు కి ఘనంగా స్వాగతం పలికారు, ఈ కార్యక్రమంలో బిఎస్పీ అధ్యక్షులు దుంపల సాయిచరణ్ , ఖమ్మం జిల్లా మహిళా కన్వీనర్ ఉప్పల మంజుల, అనిత పాల్గొన్నారు , ప్రజలందరూ కూడా ఏనుగు గుర్తుకు ఓటేస్తాం అని చెప్పడం జరిగింది, జై భీమ్ జై బీఎస్పీ జై ఆర్ ఎస్ పి అల్లిక నాయకత్వం వర్ధిల్లాలి అని గ్రామాలు మరు మోగేలా నినాదాలు చేయడం జరిగింది.

# ఘనంగా 70వ రాజ్యాంగ దినోత్సవం

### భారత రాజ్యాంగం మనకు దిక్సూచి - లెక్చరర్ దామల్ల పాపారావు

**కూసుమంచి :** మండల కేంద్రంలో భారత రాజ్యాంగం రచించి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా , 70వ దినోత్సవాన్ని ఘనంగా ప్రముఖ లెక్చరర్ దామల పాపారావు అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా లెక్చరర్ దామల్ల పాపారావు మాట్లాడుతూ ,ప్రపంచంలోనే అత్యంత గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగం భారత రాజ్యాంగం అని కొనియాడారు, భారతదేశంలోని ప్రతి పౌరుడికి భారత రాజ్యాంగం దిక్సూచి లాంటిదని తెలిపారు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి భారత పౌరులు అందరు రుణపడి ఉన్నారని అన్నారు, నేడు మనందరం అనుభవించే స్వేచ్ఛ, స్వతంత్రాలు ,భారత రాజ్యాంగ పుణ్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో కొరివి వెంకటరత్నం , మాజీ సర్పంచ్ కందుల నరసింహా రావు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి అంతోటి పుల్లయ్య, పేరం అనిల్, పేరం రాజు , దామల వెంకటేష్ ,ధారా జనార్ధన్ ,కందుల మల్లయ్య , దామల కమలమ్మ, దామల చిన్నపాపారావు ,సలవాది వేణు, దామల రాజు ,దామల సందీప్, బొల్లెద్దు వెంకన్న, దామల ఉపేందర్ , దామల సునీత ,కందుల అలివేలు, కందుల వెంకన్న ,కందుల రజిని, దారా కిరణ్ ,అంతోటి వెంకన్న ,అంతోటి రాము, తదితరులు ఈ సందర్భంగా అంబేద్కర్ కు ఘనంగా నివాళు లు అర్పించి ,పూలదండలు వేసి ,ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినారు.



# పిండిప్రోలు గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు రావిండ్ల సుధాకర్ ఆధ్వర్యంలో పొంగులేటి శీనన్న గెలుపుకై విస్తృత ప్రచారం



**తిరుమలాయపాలెం నవంబర్ 26 మనం న్యూస్ :** మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మిత్రపక్షాల ఐక్యతతో పోటీ చేస్తున్న పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకై ఆదివారం పిండిప్రోలు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తామని ఆయన తెలిపారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత 9 ఏండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డాడని అవి కూడా నాసిరికంగా ప్రాజెక్టులు కట్టించిన రెండు సంవత్సరాలకి శిధిలావస్థకు చేరాయని ఆయన ఆరోపించారు అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో పాటు న్యాయం జరుగుతుందని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని ప్రతి మహిళకు 2500 రూపాయలు పాటు పెన్షన్స్ వచ్చే వారికి ఇంకా అదనంగా ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ మేకల సత్యనారాయణ పద ముత్తు సంజీవరావు రావూరి యాకుబ్రావ్ దొడ్డ గురవయ్య జాల నాగేశ్వరరావు రామిండ్ల సుందరయ్య రామిండ్ల రాంబాబు రామిండ్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ కు మద్దతు తెలిపితే తెలుగుదేశం పార్టీ నాయకులను సస్పెండ్ చేస్తాం టిడిపి శ్రేణులు కాంగ్రెస్కే మద్దతు

### – టిడిపి పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ కొండభాల కరుణాకర్

**తిరుమలాయపాలెం 26 మనం న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్న కొందరు టిడిపి కార్యకర్తలను పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆ పార్టీ ఆ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొండబాల కరుణాకర్ అన్నారు. పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు చేస్తున్న విషయం తెలిసిందే. తిరుమలాయపాలెం మండలంలో కాకరవాయి గ్రామంలో టిడిపి పార్టీ బీరస్ పార్టీకి మద్దతు తెలిపి ప్రచారం చేస్తుండడంతో వారిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని ఆయన అన్నారు. టిడిపి నుంచి ఆమ్యామ్యాలకు లోబడి కొందరు నాయకులు బీఆర్ఎస్ పార్టీకి ప్రచారం చేస్తున్నారని కానీ కాకరవాయి గ్రామంలో టిడిపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తారని ఆయన ఓ ప్రకటనలో తెలియజేశారు.



# లోక్యాతండా నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ లో చేరిక



**కూసుమంచి, నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలంలోని లోక్యాతండాకు చెందిన 40 కుటుంబాల వారు కాంగ్రెస్లో చేరారు. ఆదివారం ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. మీ శీనన్న భారీ మెజారిటీ కోసం అంతా కృషి చేయాలని కోరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడిత్య సెట్రామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్లో చేరిన వారిలో వార్డు సభ్యుడు వడిత్య సర్మన్, భూక్యా హుస్సేన్, బాణోతు రాందాస్, భూక్యా శ్రీను, వాలికీ, మేస్త్రీ, సుశీల, శ్రీను తదితరులు వున్నారు.

# ఏన్కూరులో బీఎస్పీ పార్టీ విస్తృత ప్రచారం

**ఏన్కూరు, నవంబర్ 26(మనం న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ రాంబాబు నాయక్ ఏనుగు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదివారం మండలంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని భద్రుతండాలో పార్టీ మండల అధ్యక్షుడు యంగల నరేష్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు బీఎస్పీ పార్టీలో చేరారు. బానోత్ రాంబాబు నాయక్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. అనంతరం బానోత్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ.. ఏన్కూరు మండలంలో చాలామంది యువకులు అత్యంత ఉన్నతమైన చదువులు చదివి, ఉద్యోగాలు రాక, ప్రభుత్వం నోటిఫికేషన్ ఇవ్వక ఇంటికే పరిమితమై దీనమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా మండల ప్రజలకు నాణ్యమైన వైద్యం కరువైందని, పనిచేసే వారికి ఉపాధి కరువైందన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే బహుజన్ సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైరాలో గెలిచిన ఎమ్మెల్యేలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా స్వలాభం కోసం అధికార పార్టీలోకి వెళ్లి దోచుకున్నారని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బహుజన్ సమాజ్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉచిత విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. అనంతరం మండల కేంద్రంలో నోటు దేవో-ఓటు దేవో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ సెక్రెటరీ తంబర్ల నరసింహారావు, నియోజకవర్గ కార్యదర్శి కంచపోగు నరసింహారావు, మంద మోసెస్, లలిత, భానోత్ రజిని, భోగ ఉత్తేజ్, అనిత, మాడుగుల శరత్, మంతెన ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వ్యాపారంగా మారిన రాజకీయాలు -ఖరీదుగా మారిన ఎన్నికలు

**- డబ్బులతో గెలవచ్చని ప్రత్యర్థులు, ప్రజా బలంతో గెలవబోతున్న సిపిఎం**

**- మధిర సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్**




**ఎర్రుపాలెం, నవంబర్26(మనం న్యూస్):** ప్రస్తుత రాజకీయాలు అత్యంత ప్రమాదకరం గా మారాయని రాజకీయాలు వ్యాపారంగా దేశ భవిష్యత్తు కు ఇబ్బందికరం గాను డబ్బులుంటేనే ఎన్నికలలో పాల్గొనే పరిస్థితిని నాయకులు కల్పించార ని కానీ ఖరీదు ఎన్నికలుగా మార్చు చెందాయని ప్రజాస్వామ్య విలువలు పతాక స్థాయికి దిగజారిపోయాయని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్త పరిచారు. మండల కేంద్ర మైన ఎర్రుపాలెం రామ్ శెట్టి పుల్లయ్య భవన నందు జరిగిన విలేకరుల సమావేశం లో పొన్నం మాట్లాడుతూ ప్రచారానికి సభలకు డబ్బులు పంపిణీ చేసి తరలిస్తున్నారని విలువలకు పాతరేసి ఓట్లను గంప గుత్తగా కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ఓటర్లను అంగట్లో సరుకులు మాదిరిగా మార్చాలని ఎన్నికలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే లాగా ఉన్నాయని అన్నారు. ఇటువంటి పార్టీలకు బుద్ధి చెప్పాలని ఓటనే ఆయుధంతో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాల దుగు భాస్కర్ మాట్లాడుతూ కొట్లాడి సంపాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించ లేదని విమర్శించారు. నన్ను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే రేమిడిచర్ల గ్రామంలో పరిశ్రమల స్థాపన కోసం కేటాయించిన 60 ఎకరాల భూమిలో పరిశ్రమల స్థాపనకు కృషి చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు.కట్లేరు ప్రాజెక్టును స్థిరీకరించి నీటి సామర్థ్యాన్ని పెంచే విధంగా కృషి చేస్తానని అన్నారు.కట్లేరు ప్రాజెక్టు కింద సాగు చేస్తున్న పంట పొలాలు ఎండి పోకుండా నీటి నిల్వలు పెంచుతానని అన్నారు. నాగార్జునసాగర్ మూడవ జోన్ ను రెండో జోనుగా మార్చి సాగర్ కాలువల వెంట నీరు పారేలాగా పంట పొలాలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. జమలాపురం ఆలయానికి వచ్చే భక్తుల కు జమలాపురం చెరువుని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందేలాగా కృషి చేస్తానని అన్నారు.ఎర్రుపాలెం నుండి జమలాపురం వెళ్లే ఆర్చి గేటు వద్ద నుండి ఆంధ్ర సరిహద్దు అయిన తెలంగాణ బోర్డర్ వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తెచ్చి రోడ్డు నిర్మాణం చేపడతానని అన్నారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెంలో డివైడర్ ఏర్పాటు చేసి స్ట్రీట్ లైట్లు వెలిగిస్తానని అన్నారు, గురుకుల, కస్తూర్బా, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని మండలంలో మిగిలిపోయిన పలు సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల పైన ప్రజలు తీవ్రమైన అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ప్రజలు అధికారమిస్తే చేసింది శూన్యమని అన్నారు. జడ్పీ చైర్మన్ గా కమల్ రాజు ఫంక్షన్లు పలకరింపులు తప్ప చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఇద్దరిని ఓడించి నన్ను గెలిపించాలని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ప్రజా సమస్యల పరిష్కారం కోసం శాసనసభలో పోట్లాడుతా పోరాటం చేస్తా సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. బోడిపూడి వెంకటేశ్వరరావు కట్ట వెంకట నరసయ్య రామిశెట్టి పుల్లయ్య లు ప్రజల కోసం ప్రజల తరపున ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేశారని అన్నారు. వారు చేసిన కృషి ఫలితంగా మధిర నియోజకవర్గంలో ఎన్నో సమస్యలు పరిష్కారం అయ్యాయని నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అన్నారు. వారు లేకపోవడంతో అభివృద్ధి కుంటు పడిందని అన్నారు. తిరిగి మరల మధిర నియోజకవర్గ అభివృద్ధి బాటలో పయనించేలాగా పనిచేస్తానని అన్నారు. వారి బాటలో పయనిస్తూ పని చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సిఐటి యు నాయకులు వంగూరి రాములు, సగుర్తి సంజీవరావు, గౌర్రాజు రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడవద్దు... కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది..

**- శ్రీనివాస రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించండి.**

**- ప్రజా ప్రభుత్వం ఏర్పాటుతో అన్ని వర్గాలకు మేలు జరుగుతుంది.**

**- పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి మూడో నెంబర్ చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**

**- ముత్యాలగూడెం ప్రచారంలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు**





**కూసుమంచి, నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలం ముత్యాలగూడెం గ్రామంలో పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ఇంటి ఇంటికి వెళ్ళి విసృతంగా ప్రచారం చేశారు..హస్తం గుర్తుకు ఓటేసి శ్రీనివాసరెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పాలేరు ను మరింత అభివృద్ధి చేసి చూపిస్తారని ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని వచ్చిన వెంటనే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం అవుతాయన్నారు. ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లాంటి ఒక గొప్ప మనిషి , మంచి వజ్రం, బంగారు లాంటి ఒక గొప్ప మనసున్న మహారాజు పాలేరు ప్రజలకు దొరకటం అదృష్టంగాభావిస్తున్నాం అన్నారు, శ్రీనన్న గెలిచిన తర్వాత పాలేరు రూపు రేఖలే మారిపోనున్నాయని తెలిపారు, శీనన్న పై ప్రజలు పెట్టుకున్నా ఆశలను గెలిచిన తర్వాత నెరవేర్చి తీర్చుతాడనిహామీ ఇచ్చాడు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూరపాటి జగన్నాథం దయాగుణం



**కూసుమంచి , నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** కూసుమంచి గ్రామపారిశుధ్య కార్మికుడు గోపే.ముత్తయ్య కిడ్నీ సంభందిత అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారు, ప్రజలందరూ ఎవరికి తోచిన విధంగా వారు మనమందరమూ సహాయం చేస్తున్నాము విషయం తెలిసిందే, అలాగే ప్రమాదవశాత్తు మెదడులో రక్తం గడ్డ కట్టి హైదరాబాద్ అమృత హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కూసుమంచి చిన్నారి పోలదాసు.నవ్యకి సహాయంగా కూరపాటి జగన్నాథం %ల% సన్స్ క్లాత్ స్టోర్స్ %ల% జువెల్లరీస్ నుండి పెద్దలు కూరపాటి జగన్నాథం వారికి సహాయంగా 3000 రూపాయలు గోపి ముత్తయ్యకు, మరో 3000 పోలా దాసు నవ్యకి అందచేశారు, పెద్దనాన చూడగానే చేతులెత్తి నమస్కారం చేయాలనిపించే పెద్దరికం మా లాంటి యువకులు చేసే సహాయ కార్యక్రమాలు గమనించి ప్రోత్సహించే మీ సహృదయానికి నమస్కారం అని , కూసుమంచి ప్రజలు ముక్తకంఠంతో కృతజ్ఞతలు తెలిపారు.

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించండి

## – వినాయక దేస్ముఖ్



**తిరుమలాయపాలెం నవంబర్ 26 మనం న్యూస్ :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయం నీ కాంక్షిస్తూ. మహారాష్ట్ర ఏఐసిసి నాయకుడు వినాయక దేస్ముఖ్ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలేం మండల పరిధిలోని కాకరవాయి గ్రామంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర లో జరగబోయే ఎన్నికలల్లో పాలేరు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి నీ అత్యధిక మెజారిటీ తో పాలేరు ప్రజలు ఆశీర్వదించాలని ఆయన కోరారు..సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ నీ రాష్ట్ర లో కెసిఆర్ అప్పుల పలు చేసి ఆయన కుటుంబం లోని అందరికీ మత్రులనీ చేశాడు.. లక్షా కోట్ల రూపాయలను దోసుకొని దాసుకున్నడు అనీ విమర్శించారు..మరియు గతం లో కాంగ్రెస్ పార్టీ నుండి గేలిసిన కందళ ఉపేందర్ రెడ్డి పాలేరు నియోజకవర్గం లో ఎలాంటి అభివృధి చేశాడు ఒకసారి ఆలోచించండి అని అన్నారు.. మార్పు రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని.. దోపిడీ దొంగల ఇంటికి పాంపి తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ నీ అధికారం లోకి వచ్చేలా తెలంగాణ ప్రజలు సిద్ధంగా ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ బుద్ధా. వంశీకృష్ణ, గూడూరు ఉపేందర్, ఫ్యాక్స్ డైరెక్టర్ గుండాల లింగయ్య, బుద్ధా.కనకయ్య, తౌడబోయిన కృష్ణ ,మోరపాక నాగయ్య, గుండాల ఎల్లయ్య, దోనేపెల్లి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సురేష్, పల్లా వెంకటరెడ్డి, నల్లగట్టు దుర్గయ్య ,ముత్తయ్య పడిశాల.దయాకర్, సురికి రాములు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో రాందాస్ నాయక్ ను గెలిపించండి

## – టీపీసీసీ అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్



**ఏన్కూరు, నవంబర్ 26(మనం న్యూస్):** వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోతు రాందాస్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, జిల్లా ఎన్నికల కోఆర్డినేటర్ లోకేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాలంటూ తెచ్చుకున్న తెలంగాణ అంతా అవినీతిమయమైందని విమర్శించారు. ఉద్యమ సమయంలో చావు నోటిలో తలపెట్టానంటున్నా కేసీఆర్ కు 1200 మంది విద్యార్థుల ఆత్మబలిదానాలు చేసింది మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఎంతోమంది తెలంగాణ రాష్ట్రం కోసం అమరులయ్యారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ తెలంగాణపై గుత్తాధిపత్యం చెలాస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ 10ఏళ్ళ పాలనలో నిరుద్యోగులు, రైతులు, పేదలు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారన్నారు. ధరణితో హైదరాబాద్ శివారులో పదివేల ఎకరాలు దోచుకున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు పక్కా ఇళ్లు, దళితులకు 25 లక్షల ఎకరాల భూములను పంచారని గుర్తు చేశారు. వైరా నియోజకవర్గ ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, టీజేఎస్ జిల్లా కన్వీనర్ వర్ధబోయిన బాబు, రైతు సంఘం జిల్లా నాయకులు అమరనేని వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, నాయకులు మేడ ధర్మారావు, చందమామ నరసింహారావు, ముక్తి వెంకటేశ్వర్లు, ఆది నరసింహారావు, మాదినేని లెనిన్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, దళపతి భువనేశ్వర్ రాజు, సాయిలి నాగయ్య, తాళ్లూరి నరసింహారావు, సైదులు, మజీద్ ఖాన్, యంద్రాతి సాయి రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ధన ప్రవాహం అరికట్టేందుకు ప్లెయిన్ స్కాడ్ ఏర్పాటు




**మనం,సత్తుపల్లి నవంబర్ 26 :** సత్తుపల్లి నియోజకవర్గంలో ఎన్నికల్లో మద్యం ధన ప్రవాహం నిరోధించటానికి ఐదుగురు ఎమ్మార్వోలతో ఇద్దరు సిఐ ఐదుగురు ఎస్ఐలతో ప్లేయింగ్ స్క్వాడ్ ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామని సత్తుపల్లి రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి కల్లూరు ఏసిపి రామానుజం కలిసి తెలిపారు, ఆదివారం సాయంత్రం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు పీ ఫార్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తయిందని, పోస్టల్ బ్యాలెట్లు ఆర్ఓ ఆఫీస్ కు చేరుకున్నాయని 30వ తారీఖు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల అభ్యర్థుల సమీక్షంలో ఈవీఎంలు పరిశీలించి వారి సమీక్షంలోనే మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తి చేశామని, ఎన్నికల్లో మద్యం, నగదు ఆన్లైన్లో డిజిటల్ రూపంలో నగదు చెల్లింపు పై ముగ్గురు నోడల్ అధికారులు తో టీం ఏర్పాటు చేశామని, నగదు ను ఎక్కువ మొత్తంలో డిజిటల్ లావాదేవీతో చెల్లింపు చేపడితే వారు పరిశీలిస్తుంటారని, ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఒక వెయ్యి ఐదు వేల 50 మంది పై బైండోవర్ కేసులు నమోదు చేశామని, బైండ్రోవర్ కేసులు ఉన్న వారు ఎన్నికల నిబంధనలో అతిక్రమరిస్తే లక్ష రూపాయల జరిమాను ఆరు నెలలు జైలు శిక్ష ఉంటుందన్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా 36 సమస్యత్మక కేంద్రాలు 81 పోలింగ్ స్టేషను గుర్తించినట్లు వాటి వద్ద ప్రతిష్టమైన భద్రతను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు, 28 సాయంత్రం ఎన్నికల సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విధివిధానాలు వివరించి ఎన్నికల సామాగ్రిని అందుకే అందిస్తామని తెలిపారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని వారు కోరారు,..

# కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అద్దంకి విజయ్ కాంత్ కు డాక్టరేట్.



**మధిర,నవంబర్26 (మనం న్యూస్):** ఉస్మానియా విశ్వవిద్యాలయం కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అద్దంకి విజయ్ కాంత్ డాక్టరేట్ సాధించార౦.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నీ కాలజ్ ఆఫ్ టెక్నాలజీ మాజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. శ్యాంసుందర్ పర్యవేక్షణలో నావెల్ అండ్ ఇంటెన్సిఫైడ్ ప్రాసెస్ ఫర్ ద ప్రొడక్షన్ ఆఫ్ డైమిథైల్ ఫామా అమయిడ్ డైమథైల్ ఎసిటాల్ అను అంశంపై విస్తృతమైన పరిశోధన పూర్తి చేసి సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని పరిశీలించిన ఓయూ ఎగ్జామినేషన్ బ్రాంచ్ అధికారులు ఆయనకు కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో పీహెచ్డీ పట్టా ప్రధానము చేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధిర మండలం తొర్లపాడు గ్రామానికి చెందిన అద్దంకి జయరావు మరియు అద్దంకి పద్మ ప్రథమ కుమారుడు అద్దంకి విజయ్ కాంత్ మధిర పట్టణంలో గల సమతా కాన్వెంట్లో పదో తరగతి, సుశీల జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్, హైదరాబాదులోని బివి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు బీటెక్ కెమికల్ ఇంజనీరింగ్, కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ ఉస్మానియా యూనివర్సిటీ నందు ఎంటెక్ కెమికల్ రియాక్షన్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన ఆయన ఓయూ నుండి కెమికల్ ఇంజనీరింగ్ లో పీహెచ్డీ పూర్తి చేశారు. ఆయన 2013 నుండి దాదాపు పది సంవత్సరములగా ఉస్మానియా యూనివర్సిటీ కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ విధులు నిర్వహిస్తున్నారు.

# యుసిసిఆర్ఐ ఎంఎల్ అభ్యర్థిగా గెలిపించండి



**కల్లూరు టౌన్ నవంబర్ 26 (మనం న్యూస్):**

పేద బడుగు బలహీన వర్గాల సేవయే లక్ష్యంగా ఏర్పడిన పార్టీ యు సి సి ఆర్ ఐ ఎం ఎల్ పార్టీ గత కొన్ని సంవత్సరాలుగా పోడు భూములు గోదాన భూములు పేదలకు పంచడమే లక్ష్యంగా ఉద్యమం చేస్తున్నటువంటి మా పార్టీని ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో సత్తుపల్లి నియోజకవర్గం నుండి యు సి సి ఆర్ ఐ ఎం ఎల్ పార్టీ అభ్యర్థిగా చిప్పలపల్లి వీరయ్య పోటీ చేస్తున్నటువంటి కుట్టు మిషన్ గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆదివారం కల్లూరు పట్టణ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి చిప్పలపల్లి వీరయ్య మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2010 నుంచి పోడు భూములు పోరాటం చేస్తూ ఫారెస్ట్ అధికారులకు ఎదిరించి పోరాడి నాగుపల్లి, రెడ్యాలపాడు నలువారిగూడెం, పట్వారి గూడెం గ్రామాలలో 450 ఎకరాలు పంచడం జరిగిందని 250 మందికి మూడు కుంటల చొప్పున ఇళ్ల స్థలాలు ఉచితంగా ఇప్పించామని తెలిపారు. మా పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఉచిత వైద్యం ఉచిత విద్య ఇండ్లు లేని వారికి వంద గజాల ఇళ్ల స్థలం ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవోదయ కళాకారులు పోలూరు రాము, జాగటి నాగేశ్వరరావు, రాంబాబు ,నరేష్ పార్టీ కార్యకర్తలు కుంజా కృష్ణ, కొట్టేబాసు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు అభివృద్ధి ఆదర్శంగా నిలవాలి
## – రాజ్యసభ సభ్యులు బండి పార్ధసారధి రెడ్డి

**– ముఖ్యమంత్రి కెసిఆర్ స్ఫూర్తితో పారిశ్రామిక రంగం నుంచి ప్రజాసేవకై రాజకీయాల్లోకి వచ్చా**
**– సత్తుపల్లి అభివృద్ధిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తో కలిసి భాగస్వామ్యం అవుతా అవుతా**



**మనం,సత్తుపల్లి నవంబర్ 26 :** సత్తుపల్లి లో జరుగు అభివృద్ధి పనులు భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి కెసిఆర్ స్ఫూర్తితో ఆయన పిలుపు మేరకు ప్రజాసేవే లక్ష్యంగా ఆయన ఆశయ సాధన కోసం పారిశ్రామిక రంగం నుంచి రాజకీయాల్లోకి వచ్చానని హైటిరో అధినేత రాజ్యసభ సభ్యులు బండి పార్థసార రెడ్డి అన్నారు, సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గ ముద్దుబిడ్డగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి ప్రజాసేవ కోసం తన వంతు భాగస్వామ్యంగా సత్తుపల్లి అభివృద్ధికి భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా ఉండేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు, 1996లో స్థాపించిన సంస్థ హైటిరో అంచులంచలగా ఎదుగుతూ 130 దేశాలలో హైటిరో సేవల్లో దాదాపు 3 వేలకు మందికి పైగా పనిచేస్తున్నారని, తెలంగాణ వ్యాప్తంగా 1800 మంది పనిచేస్తున్నారని, ఈ ప్రాంత బిడ్డగా జలగం వెంగ వెంగళరావు అభివృద్ధిని కొనసాగిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం తన వంతు సహాయం గా విద్యార్థులు సౌకర్యార్థం నాలుకోట్ల రూపాయలతో అత్యాధునిక లైబ్రరీ నిర్మాణం చేపట్టడం జరిగిందని, తల్లాడ, పెనుపల్లి ,వేంసూరు మండలాల్లో సెంట్రల్ లైటింగ్ నిర్మాణంతోపాటు బస్టాండ్ నిర్మాణం జూనియర్ డిగ్రీ కళాశాల నిర్మాణం చేపడతామని, గ్రీన్ ఫీల్డ్ హైవేకు వేంసూరు మండలంలో ఇంటర్నల్ కనెక్టివిటీ ఏర్పాటు చేశామని, కల్లూరు మండలంలో ప్రత్యేక మున్సిపాలిటీ భవన నిర్మాణం చేపడతామని, సత్తుపల్లిలో ఐటీ హబ్ నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రతి మండలంలో శిల్పారామం ఏర్పాటు చేస్తామని, వెజ్ నాన్ వెజ్ మార్కెట్లు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామన్నారు, సింగరేణి నిర్వాసితులకు బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు, పలు మండలాల్లో రెసిడెన్షియల్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు, సాయిస్ఫూర్తి ట్రస్టు ద్వారా అనేక గ్రామాలలో ఇప్పటికే మంచినీటిని అందించడం జరుగుతుందని, ఈ నెలరోజుల వ్యవధిలోనే ఈ ప్రాంత నిరుద్యోగం యువతకు 180 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని, భవిష్యత్తులో మరింత మంది కి అవకాశాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు, తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో 1500 పడకల తో 750 కోట్ల రూపాయలతో క్యాన్సర్ క్లినిక్ సెంటర్ ను ఏర్పాటు చేశామని మార్చిలో ప్రారంభిస్తామని తెలంగాణ వాసిగా డాక్టర్ గా శాస్త్రవేత్తగా తెలంగాణ ప్రజలు మేలుకోరి ప్రజాసేవకే పనిచేస్తున్నానని ఈ ప్రాంత బిడ్డగా సత్తుపల్లి నియోజకవర్గంలో భవిష్యత్తులో మరింత అభివృద్ధి పనులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని ఎవరికి ఏ అవసరం వచ్చిన తన శక్తి మేరకు సహాయ సహకారాలు అందిస్తానని, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మీలో ఒకడిగా నిత్యం మీ వెంట ఉండి ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్న స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, సత్తుపల్లి అభివృద్ధి చెందుతున్న గ్రామంలో రాబోయే ఐదు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు,

**మానవత్వం చాటుకున్న బండి పార్థసారథి రెడ్డి**

ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న సాక్షి దినపత్రిక రూరల్ రిపోర్టర్ కొవ్వూరి సాంబశివరావు గురించి రిపోర్టర్లు వివరించగా వెంటనే హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సాంబశివరావు బంధువులకు ఫోన్ చేసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి వైద్య ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు, ఈ ప్రాంత జర్నలిస్టుల సోదరులకు తమ సంస్థ తరపున హెల్త్ కార్డులు అందిస్తామని ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు, సత్తుపల్లి ప్రెస్ క్లబ్ తరపున రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డికి జర్నలిస్టు సోదరులు ధన్యవాదాలు తెలియజేశారు,

## నాయకుడు అంటే ఎలాగ ఉండాలో నేను చూపించాను : కందాళ



**కూసుమంచి ,నవంబర్ 26 ( మనం న్యూస్ )** : గత ఎమ్మెల్యేలు,ఎంపీలు,మంత్రుల కంటే నేను విభిన్నమైన వ్యక్తిని పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు, కూసుమంచిలో జరిగిన ఎన్నికల భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మీకు ఊహ వచ్చినప్పటినుండి,ఎంతో మంది ఎమ్మెల్యేలు,ఎంపీలు,మంత్రులను చూశారు,ఏ ఒక్కరైనా మన గ్రామాల్లో గుడికి,బడికి,పేదలకు సహాయం చేశారా ఒక్కసారి ఆలోచించండి అని సభ ముఖంగా ప్రజలను కోరారు, నిత్యం క్యాంప్ కార్యాలయంలో మీకు అందుబాటులో ఉన్నా,నేనే కాకుండా,నా భార్య,పిల్లలు మీలో ఒక్కరిగా ఉన్నాం , ఇంతకంటే ప్రజలకి అందుబాటులో ఉండే నాయకులు ఇంకెవరు ఉండరు అని తెలిపారు, ప్రభుత్వ పథకం అందని గడప లేదు,కందాళ ఉపేందర్ రెడ్డి తొక్కని గడప లేదు అన్నారు,ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన కందాళ కు గజమాలతో స్వాగతం పలికిన కూసుమంచి గ్రామస్థులు. గ్రామం మొత్తం హోరెత్తి విధంగా హర్షద్వానాలు ,జై జైలు నినాదాలతో కూసుమంచి బస్టాండ్ సెంటర్ మొత్తం మార్మోగించారు , బస్టాండ్ సెంటర్ మొత్తం మార్మోగించారు ప్రజలు, కూసుమంచి లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి , మరోసారి ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి, ఈ నెల 30వ తారీఖున జరిగి ఎన్నికల్లోమరోసారి ప్రజలందరూ నన్ను ఆశీర్వదించి, ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఇంటూర్ బేబీ, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మండల ఎంపీపీ బానోతు శ్రీనివాస నాయక్ , బి ఆర్బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య ,ఆసిఫ్ పాషా ,గ్రామ శాఖ అధ్యక్షులు కొక్కిరేణి సీతారాములు, గుడి చైర్మన్ కొక్కిరేణి వీరస్వామి, చాట్ల పరుశురాం ,రామస్వామి బాలకృష్ణారెడ్డి, మల్లేడు వెంకటేశ్వరరావు , జరుపుల బాలాజీ నాయక్ ,దోమల సంతోషం, దోమల వెంకులు, భారీ రమేష్ ,భారీ మలుసూర్, కట్ల నాగేశ్వరరావు ,అరవపల్లి వెంకటేశ్వర్లు ,మక్కపల్లి రామకృష్ణ ,తంగేళ్ల బుచ్చిబాబు, పుట్ట అంజయ్య ,అంబాల శ్రీనివాస్, గోపి రాము, దాసరి వెంకన్న, మందడి పద్మ, మందడి వెంకట్ రెడ్డి ,గోపయ్య, రామ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సండ్ర యువ ప్రా(ప్ర)వీణ్యం



**కల్లూరు నవంబర్ 26 (మనం న్యూస్):** నమ్ముకున్న వ్యక్తికి నమ్మకంగా పనిచేయడం నమ్మకం లేని వ్యవహారంగా ఉన్న రోజుల్లో నమ్మకమైన వ్యక్తులే కరువయ్యారు. సెంటిమెంట్ లు చెల్లని రోజులు, కమిట్మెంట్ లు కనిపించని పరిస్థితులు సమాజంలో కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలోనూ, పార్టీ కార్యకలాపాల్లోనూ యువకులే ఎక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పార్టీ కోసం పని చేస్తున్నారా? లేక పరిస్థితులకి బందీలై పనిచేస్తున్నారా? పక్కన పెడితే ఎన్నికలతో సంబంధం లేకుండా తను నమ్ముకున్న నాయకుడు కోసం గత పదేళ్లుగా పనిచేస్తున్నాడు ఓ యువనాయకుడు. మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన పోట్రూ ప్రవీణ్. వృత్తి రీత్యా వ్యాపార రంగంలో ఉన్నప్పటికీ తమ నాయకుడి కోసం పనిచేయడం ఆనందంగా ఉందని అంటున్నారు.ఆదివారం ప్రచారంలో ఉండగా మీడియా ఆయనను పలకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎంతోమంది నాయకులు సత్తుపల్లి నియోజకవర్గాన్ని పాలించారు.ఏదో ఒక సందర్భంలో తప్ప ప్రజలు నాయకుల పేర్లు వినడమే గాని చూసింది తక్కువే. కానీ ఇవాళ సండ్ర చూడని వాళ్ళు, తెలియని వాళ్ళు నియోజకవర్గంలో ఏ ఒక్కరు ఉండరని ఖచ్చితంగా చెప్పగలను.మంచైనా,చెడైనా ప్రజల్లోనే నిత్యం ఉంటున్నాడు. సత్తుపల్లి నియోజకవర్గంలో 289 పోలింగ్ స్టేషన్ లు, 2,38,621 మంది జనాభా 138 పంచాయతీలున్నాయి. ఏ గ్రామంలో ఏ సమస్య ఉందో, ఏ మండలంలో ఎవరైమి చేస్తున్నారో, నియోజకవర్గంలో ఎవరు వ్యక్తిత్వం ఏంటో గణాంకాలతో సహా చెప్పగల గొప్ప నాయకుడు.అటువంటి నాయకుని గెలిపించుకుంటే సత్తుపల్లి నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రాలకు దీటుగా అభివృద్ధి చేయగలరు. అంతేగాని కొత్తగా వచ్చేవారికి అవకాశాలు ఇచ్చి ఇబ్బందులు పడటం కంటే వారి వల్ల పెద్దగా ఒరిగేదేమీ లేదని అన్నారు. వచ్చినవారు పరిస్థితులు అర్థం చేసుకోనే లోపే పుణ్యకాలం కాస్త పూర్తవుతుందని అభివృద్ధి ఐదేళ్లు వెనక్కి పోతుందని అన్నారు. మంత్రి పదవి లేకపోయినా నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడు. కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఆయనను కోరుకుంటున్నారని అన్నారు.మరొకసారి మనమందరం ఎమ్మెల్యే గా ఆయనకు అవకాశం ఇస్తే తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ఆయనకు ఖచ్చితంగా మంత్రి పదవి దక్కుతుందని,నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి గురించి ఆలోచించే పనేలేదని అన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తే మేనిఫెస్టోలో కంటే అదనపు పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు అభివృద్ధి చేసేది ఎవరో? ఎవరు చేయగలరో? గుర్తించి ఓటు వేయాలని సూచించారు. నాయకత్వం అంటే నలుగురిని వెంటేసుకొని తిరగడం కాదని నలుగురు కోసం పనిచేసేవాడై ఉండాలని అన్నారు. అటువంటి నాయకుడైతే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని అటువంటి ప్రజానాయకుడు సండ్ర మాత్రమేనని ఆయనను గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. గ్రామస్తులందరూ మీ అమూల్యమైన ఓటు ముద్రను సండ్ర వెంకటవీరయ్య కు వేసి గెలిపించాలని కోరారు. సండ్ర గెలుపు కోసం సర్వశక్తుల పనిచేస్తానని గ్రామంలో అత్యధిక మెజారిటీ తీసుకొస్తానని ఆయన తెలిపారు.

## కొతారి వెంకటమ్మ కు నివాళులు అర్పించిన నామ నాగేశ్వరరావు గారు, లింగాల కమల్ రాజు



**మధిర,నవంబర్26(మనం న్యూస్):**మధిర మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొతారి రాఘవరావు మాతృమూర్తి కొతారి వెంకటమ్మ కి ఖమ్మం పార్లమెంట్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ పక్షనేత నామ నాగేశ్వరరావు , బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం నాడు జీలుగుమాడు గ్రామంలో రాఘవరావు నివాసంలో జరిగిన వెంకటమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన వారు అక్కడ ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి పరామర్శించారు. కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలి

## రైతుబంధుకు అనుమతించడం అంటే బిఆర్ఎస్ పార్టీకి మేలు చేసే విధంగా ఈసీ వ్యవహరించడమే



**దమ్మపేట, నవంబర్ 26, (మనం న్యూస్) :** అన్నవరపు కనకయ్య, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డబ్బు పెట్టి ఎన్నికల్లో గెలవాలనుకునే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి.....ప్రజా పోరాటాల సారథి సిపిఎం ను గెలిపించండి అశ్వరావుపేట నియోజకవర్గ సిపిఎం పార్టీ అభ్యర్థి పిట్టల అర్జున్ గెలుపుకై భారీ బైక్ ర్యాలీ....స్థానిక దమ్మపేట మండలం సిపిఎం పార్టీ మండల కార్యాలయం నుండి వందలాది బైక్ లతో ర్యాలీగా మండలం మొత్తం ప్రచారం నిర్వహించారు. సిపిఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఎర్రజెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కేవలం డబ్బు ద్వారానే ఎన్నికల్లో గెలవొచ్చనే ధోరణితో వ్యవహరిస్తున్నాయనీ, అటువంటివారిని ఈ ఎన్నికల్లో ఓడించి ప్రజా పోరాటాల సారథి సిపిఎం పార్టీని గెలిపించాలని కోరారు. ఇప్పటినుండే డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ఇటువంటి చర్యలను ప్రతి ఓటరు తీవ్రంగా ఖండించాలన్నారు. పోడు భూములకు పట్టాల కోసం, బీడు భూములకు సాగునీరు అందించేందుకు, ఉపాధి హామీ చట్టం క్రింద కూలీలకు రోజువారీ కనీస వేతనం ఇచ్చేందుకు, దేశంలో సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడంలో, పకడ్బందీగా అమలు చేసేందుకు సిపిఎం పార్టీ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజా సమస్యలు గూర్చి ఏ రోజు మాట్లాడని కాంగ్రెస్,టిఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దిగారన్నారు.గతంలో గెలిచిన ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందనీ, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారనీ, కెసిఆర్ ప్రభుత్వ పథకాలంటూ బూటకపు హామీలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. పోడు సాగుదారులందరికీ పట్టాలివ్వాలని ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని సిపిఎం పార్టీ అశ్వరావుపేట నుండి ఆదిలాబాద్ వరకు రహదారుల దిగ్బంధనం చేసిందన్నారు. దీనితో ప్రభుత్వం దిగివచ్చి పట్టాలిచ్చిందని అన్నారు. సాగు భూముల్లో హరితహారం పేరిట మొక్కలు నాటితే ఫారెస్ట్, ప్రభుత్వ నిర్బంధాలను అధిగమించి కొట్లాడింది సిపిఎం పార్టీనే అన్నారు. ఇప్పటికీ నియోజకవర్గంలో గిరినేతరులకు పోడుపట్టాలివ్వలేదని,తాము గెలిస్తే పోడు పట్టాల కోసం కొట్లాడుతామన్నారు. రాష్ట్రంలో ఇప్పుడు రైతుబంధుకు ఎన్నికల కమిషన్ అనుమతించడం అంటే టిఆర్ఎస్ పార్టీకి మేలు చేసే విధంగా వ్యవహరించడమేనని, కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి దాని కూటమిలోని రాజకీయ పార్టీలు ఒక్క తాను ముక్కలే అని విమర్శించారు. నియోజకవర్గంలో పామాయిల్ రిఫైనరీ ఏర్పాటుకు కృషి చేస్తాం కొక్కెరపాటి పుల్లయ్య, పార్టీ అశ్వరావుపేట నియోజకవర్గ కన్వీనర్ నియోజకవర్గంలో అధికంగా పామాయిల్ సాగు చేసుకునే రైతులు ఉన్నారని, తమను గెలిపిస్తే పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వంతో కొట్లాడుతామని, ఇక్కడే పామాయిల్ రిఫైనరీ ఏర్పాటుకు కృషి చేస్తామని, పామాయిల్ గెలలు కొట్టే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపుతామని అన్నారు. సాగు చేసుకునే భూముల్లో మొక్కలు నాటి ఫారెస్ట్ అధికారులు ప్రజల్ని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తే,వారి ఆగడాలకు ఎదురు నిలిచి కొట్లాడింది సిపిఎం పార్టీనే అన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలను ఓడించి, నిత్యం ప్రజల మధ్య ఉండే ఎర్ర జెండా బిడ్డను ఇవియంలో ఒకటో నెంబర్ పై తమ ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దని , బిజెపి దాని కూటమిలోని రాజకీయ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ బైక్ ర్యాలీలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ, దమ్మపేట మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# తెర ముందు జై... తెర వెనుక నై... ?

### 3 రోజులలో నాయకులను మద్దతు కూడగొట్టే పనిలో బిజీబిజీ

### అసమ్మతి నాయకులను బుజ్జగించే పనిలో నేతలకు తలనొప్పి

### పోల్ మేనేజ్మెంట్ కీలకం



**భద్రాచలం, నవంబర్ 26, (మనం న్యూస్) :** శాసన సభ ఎన్నికలు ప్రచారానికి మరో మూడురోజులు గడువు ఉండటంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లెలు,పట్టణాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు బిఆర్ఎస్ పార్టీల నాయకులు ,కుటుంబ సభ్యులు నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రచారం చుట్టి వస్తున్నారు. అయితే ప్రధాన పార్టీలలో కొనసాగుతున్న కొందరు నాయకులు మాత్రం తమ పార్టీలో తెర ముందు జై..... తెర వెనుక నై అనే చందంగా ప్రవర్తిస్తుండటం బరిలో నిలిచే అభ్యర్థి వీరి తీరు తలనొప్పిగా మారింది.....ఎవరిని నమ్మాలో తెలియని పరిస్థితి దాపురిం చింది.. వీరిని గుర్తించేందుకు పార్టీల అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ కు కత్తిమీద సా ములా తయారైంది. పార్టీల నేతలు ఇప్పటికే వందమంది ఓటర్లకు ఒకరికి చొప్పున బాధ్యతలను అప్పగించారు. స్థానిక ప్రజల కష్టాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుంటు ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారా....! లేక నజరాణాలు ముట్టలేదని అంటి అన్నట్లు వ్యవహరిస్తున్నారా...? అనే సందేహం అభ్యర్థి తెల్లం వెంకట్రావు మనసును కలచివేస్తుంది. అభ్యర్థి వెంకట్రావు గట్టి ప్రయత్నమే చేస్తున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తనకు ఓట్లు పడని చోట ఏదో విదంగా ప్రలోభాలకు సైతం తెరలేపే అవకాశం లేకపోలేదని రాజకీయ పండితులు బావిస్తున్నారు.

# పాయం గెలుపు ఎప్పుడో ఖాయం

## మెజార్టీయే మాకు ముఖ్యం : కాంగ్రెస్



**బూర్గంపహాడ్, నవంబర్ 26 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామం లో పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం వాడ వాడల్లో వీధి వీధుల్లో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను వివరిస్తూ కెసిఆర్ 10 సంవత్సరాలలో ప్రజలను మోసం చేస్తూ కుటుంబ పాలన కొనసాగిస్తూ పదేళ్ల దుర్మార్గ పాలన చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడని ఓటర్లకు తెలిసేలా వివరిస్తూ దూసుకుపోతున్న హస్తం గుర్తు తో అడుగులు వేస్తున్న ప్రజా దండు... పాయం గెలుపుకు పినపాక గడ్డపై ప్రజలు ఎప్పుడో తీర్పించారు. అందుకే ప్రజలు స్వచ్ఛందంగా పాయం వెంకటేశ్వర్లు గెలుపు కోసం కదులుతున్నారని ప్రత్యర్థి పై మెజార్టీ ఎంత సాధిస్తాం అన్నదే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ యొక్క లక్ష్యం ఇక పినపాక గడ్డ పై పాయం కు ఎదురేలేదంటూ డప్పు శబ్దాలతో గిరిజన కొమ్ము నృత్యాలతో చిందులు వేస్తూ సారపాకలో కాంగ్రెస్ ప్రచారాన్ని ప్రత్యర్థి ఊహించని రీతిలో కదులుతున్న ప్రజా దండు.

# తెలంగాణా ప్రభుత్వం ఆస్తులు తాకట్టు పెట్టింది

## బీజేపీ రాష్ట్ర నాయకులు రామచంద్రు నాయక్



**భద్రాచలం, నవంబర్ 26 ( మనం న్యూస్) :** కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణా కేసీర్ చేతిలో పెడితే.. ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టాడని బీజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఐఏఎస్ అధికారి రామచంద్రు నాయక్ ఆరోపించారు. ఆదివారం స్థానిక రెడ్డి సత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పైసలు ఇవ్వందే ప్రభుత్వ పథకాలు పొందలేని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మళ్ళీ బి ఆర్ ఎస్ కి పట్టం కడితే, రామయ్య క్షమించడని అన్నారు. ధరణి ఒక బోగస్ అని దుయ్య బట్టారు. బీజేపీ భద్రాచలం అభ్యర్థి కుంజా ధర్మా మాట్లాడుతూ, భద్రాచలం అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం అని అన్నారు. కేసీర్ ప్రభుత్వం భద్రాచలం రామాలయం అభివృద్ధిని విస్మరిస్తే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 43 కోట్ల రూపాయలు నిధులను ప్రసాద్ పథకం ద్వారా మంజూరు చేసిందని తెలిపారు. బీజేపీ కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భద్రాచలం ఎన్నికలు ఇంచార్జి రామకృష్ణ,డివిజన్ ఇంచార్జి త్రినాదరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# సంధాని సేవలు మరువలేనివి



**గుండాల, నవంబర్ 26, (మనం న్యూస్) :** గుండాల ఎంపిటిసి జన హృదయ నేత ఎస్.కె సంధాని మొదటి వర్ధంతిని గుండాల మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కూటమి ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. గుండాల మండల ప్రజలలో సందాని చెరగని ముద్రగా నిలిచాడని భౌతికంగా మన మధ్యలో లేకపోయినా ప్రజల గుండెల్లో సంధాని ఎప్పటికీనిలిచి ఉంటాడని వారు కొనియాడారు. ప్రజా సమస్యలపై నిరంతరం అలుపెరగని పోరాటం చేసేవాడని ప్రశ్నించే గొంతుక సంధాని లేని లోటు మండలంలో కనిపిస్తుందని ఆయన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తొలెం సాంబయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల అప్పారావు, పినపాక నియోకవర్గ సమన్వయకర్త ఇల్లందుల నరసింహులు, మొలకం మధు, మల్లయ్య,, యాకయ్య, రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ గుండాల మండల అధ్యక్షుడు కో డెం ముత్యమాచారి పోంబోయిన ముత్తయ్య, ఈసం పాపారావు, సిపిఐ మండల నాయకులు రవి వర్మ, సంధాని సతీమణి సల్మా కుటుంబ సభ్యులు షారోజు అజాద్, సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి రేగాకు మద్దతు తెలిపిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ

## చైర్మన్ నల్లా రాధాకృష్ణ




**మణుగూరు, నవంబర్ 26 (మనం న్యూస్) :** బిఆర్ఎస్ పినపాక ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు గెలుపుకు పూర్తి మద్దతు ప్రకటించిన తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ నల్లా రాధాకృష్ణ. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు మణుగూరులో విలేకర్ల సమావేశం లో నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితోనే సాధ్యమైందని తెలియజేశారు. బి టి పి ఎస్ భూ నిర్వాసితులకు 364 మంది కి ఒకేసారి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత రేగా కాంతారావు కి దక్కిందన్నారు. మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించారు. మణుగూరు పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో కీలకపాత్ర పోషించారు. అందుకే పినపాక నియోజకవర్గ ప్రజలు రేగ కాంతారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు తెలంగాణ ఉద్యమకారులు జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పప్పుల సుధాకర్, వి. శ్రీను, బాబురావు, ప్రణయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేగా ను గెలిపిద్దాం.. కేసీఆర్ కు గిఫ్టుగా ఇద్దాం



**బూర్గంపహాడ్, నవంబర్ 26 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పట్టణంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం అభ్యర్థి రేగా కాంతారావు గెలుపు కోసం అందరూ కృషి చేయాలని రేగా కాంతారావు మరలా పినపాక గడ్డపైన గెలుపు జండా ఎగరవేసిన పిమ్మట మన గిరిజన బిడ్డ రేగా కాంతారావు కోరినట్లుగా పినపాక నియోజకవర్గంకి కెసిఆర్ భద్రాద్రి గడ్డపై మాట ఇచ్చిన ప్రకారం పినపాక నియోజకవర్గం అభివృద్ధికి సంక్షేమ పథకాలు వరాలు జల్లుగా కురిపిస్తారని, అంతేకాకుండా గిరిజన బిడ్డల కోరినట్లుగా పోడు భూములకు పట్టాలు, దళిత బంధు, బీసీ బందు, రైతుబంధు పథకాలు లాంటివి పినపాక ప్రజలకు ముందుగా అందేలా రేగా కాంతారావు మీ తరపున కృషి చేస్తారని పినపాక అభివృద్ధి కొరకు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అందరూ రేగా కాంతారావుకు సపోర్టుగా నిలుస్తారని అదేవిధంగా రేగా కాంతారావు గెలుపు కోసం మీరందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడిన బి.ఆర్.ఎస్ నాయకులు.

## బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుని గెలిపించాలి

### ఇంటింటికీ గులాబీ శ్రేణులు ముమ్మరంగా ప్రచారం..



**కరకగూడెం, నవంబర్ 26 (మనం న్యూస్) :** ప్రజల పక్షాన నిలిచిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఆకాంక్షించారు. కరకగూడెం మండలంలోని అనంతారం గ్రామ పంచాయతీలో అల్లేరుగూడెం, అనంతారం, కొత్తూరు గ్రామంలో వాడవాడనా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ తిరుగుతూ ఈవీఎం నమూనాతో ప్రచారం నిర్వహించారు. కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు,బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోలను ప్రజలకు వివరించారు.ఈ నెల 30తేదిన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మ సత్యనారాయణ అక్కిరెడ్డి సంజీవరెడ్డి,జాడి మురళీధర్,అత్తె సత్యనారాయణ(ఉప సర్పంచు), అత్తె ముకుంద, బత్తిని సీతయ్య, పుసునూరి అంజయ్య,తాటి వెంగళరావు, అత్తె నాగేశ్వరరావు, పాయం రాజబాబు, గుడ్ల రంజిత్, చీమల నాగేశ్వరరావు, కోడెం బొత్తయ్య, తోలెం రామారావు, కల్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల పాదయాత్ర



**ఆళ్లపల్లి, నవంబర్ 26 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీలో అయ్యప్ప మాల ధరించిన 31 మంది స్వాములు మండల పరిధిలోని రామానుజ గూడెం సమీపంలో గుట్ట మీద కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి కాలినడకన సుమారు 8 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం అక్కడ లక్ష్మీ నరసింహ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు రణం మల్లికార్జున్, పొదిల రాము, యాసరపు శ్రీను, మన్యం సుబ్బారావు, తాళ్లపల్లి రవి, స్వాములు తాళ్లపల్లి శేఖర్, ఈశ్వరోజు సద్గుణ చారి, వగలబోయిన అశోక్ కోరుకొప్పుల సాగర్, యాసరపు సాగర్, కొమరం సుధాకర్, తాళ్లపల్లి నవజీవన్, తాళ్లపల్లి వినయ్, సిలివేరి సతీష్, సుతారి అజయ్ బిజ్జా శంకర్ కోనేటి వీరభద్రాచారి, వగలబోయిన రాంబాబు, యుగేంద్ర చారి, నాగేష్, సిద్ధు, రామ్ చరణ్ సాయి, తాళ్లపల్లి అఖిల్, కిసరి చింటూ కీసరి సాయిరాం తదితరులు పాల్గొన్నారు

## మెచ్చా నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన హైకోర్టు న్యాయ వాది రమేష్



**దమ్మపేట, నవంబర్ 26 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చ నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన హైకోర్టు న్యాయవాది పెనుబల్లి రమేష్ బాబు ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేచ్చ నాగేశ్వరరావును ప్రభుత్వా న్యాయవాదిగా ఎన్నిక కాబడిన తర్వాత తొలిసారిగా నాగేశ్వరావును కలవడం చాలా సంతోషదాయకమని ఆయన అన్నారు అలాగే ప్రభుత్వం న్యాయవాదిగా ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావును కలవడం జరిగిందని ఆయన పాత్రికేయులకు తెలియజేశారు.

# చెరుకు రైతు గుర్తుకు ఓటెయ్యండి

గిరిజన, గిరిజనేతర సమస్యలు పరిష్కరించాలి.

పంచేవారికి కాదు... పనిచేసే వారికే ఓటేయండి.

ఓటు మన భవిష్యత్ తరాల తలరాతలు మార్చాలి.

గెలిపించండి.. ఆదరించండి... అభివృద్ధి చూడండి.

భారత చైతన్య యువజన పార్టీ

భద్రాచలం శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి

పూనెం ప్రదీప్ కుమార్.



**భద్రాచలం, నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** భారత చైతన్య యువజన పార్టీ భద్రాచలం శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో బీసీవై పార్టీ పోటీ చేస్తుందని, నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా తమ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొన్నాయని ఆయన అన్నారు. ప్రాంత గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతర ప్రజలకు కొన్ని మౌలిక హక్కులు కల్పించాలని, ఓటు హక్కు ఉన్నప్పుడు, ఇంటి పనులు ఇస్తున్నప్పుడు, గిరిజనేతరులకు కొన్ని పథకాలు వర్తిస్తున్నప్పుడు కొన్ని హక్కులు గిరిజనేతరులు అడగడం సమంజసమేనని, గిరిజన, గిరిజనేతర ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇక్కడ పోటీ చేస్తున్న రాజకీయ పార్టీ అభ్యర్థులు కూడా గిరిజనేతరుల పట్ల, గిరిజనుల పట్ల తమ వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించే హక్కును కాల రాయడమంటే మానవ హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు. రాజకీయ పార్టీలు గిరిజనేతరులను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప సమాజంలో ఎటువంటి హక్కులు లేకుండా వివక్షకు గురవుతూ సొంత దేశంలో, స్వరాష్ట్రంలో, సొంత ఇంటిలో పరాయి వారిలా నివసిస్తున్నామని అనేకమంది గిరిజనేతరులు ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన, ఆదివాసీ ప్రజల బ్రతుకులు అత్యంత దయనీయంగా మారాయని, గిరిజనుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసే ఉంటే ఇప్పటికీ జట్టిల మీద ఆసుపత్రులకు తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది కాదన్నారు. బీసీవై పార్టీ ఏ పార్టీకి తొత్తుగా పని చేయదని, రైతుల, యువజన సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నిస్వార్థంగా ప్రజల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తామని మానవ హక్కుల పరిరక్షనే తమ పార్టీ ధ్యేయమన్నారు. చైతన్యవంతమైన భద్రాచలం నియోజకవర్గ ఓటర్ లారా ఒక్కసారి ఆలోచించండి మనము వేసే ఓటు మన భావితరాల భవిష్యత్తులను మార్చే విధంగా ఉండాలేతప్ప మన జీవితాలను, మన వ్యవస్థను చిన్న భిన్నం చేసే విధంగా ఉండే వారికి మనం ఓటు వేసి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. సమన్యాయం సుపరిపాలన అందించే దిశగా ప్రజల హక్కులను కాపాడే దిశగా పనిచేస్తున్న బీసీవై పార్టీ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ బ్యాలెట్ లోని ఏడవ నెంబర్ గుర్తులో ఉన్న చెరుకు రైతు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి మన భవిష్యత్ తరాలకు మంచి మార్గదర్శకులుగా ఉండాలని ఆయన కోరారు.

## ఇల్లందు మున్నూరు కాపు సంఘం వన సమారాధన

వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర.

మున్నూరుకాపులుఐక్యతగాఉండాలి... రాజకీయంగా ఎదగాలి.

త్వరలోనే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు... రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర .



**ఇల్లందు, నవంబర్ 26 (మనం న్యూస్ ) :** ఇల్లందు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు మండలంబొజ్జాయిగూడెం పంచాయతీలోని ఎస్ ఎస్ గార్డెన్స్ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసుకున్న వన సమారాధన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఒద్దిరాజు రామచంద్ర ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులందరూ ఐక్యంగా ఉండి హక్కులను కాపాడుకోవాలని మున్నూరు కాపు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కోరారు. మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని మున్నూరు కాపు కుల సంఘస్తులకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు భవనం కొరకు హైదరాబాదులోని కోకాపేటలో ఐదెకరాల స్థలము, రూ 5 కోట్ల నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. తెలంగాణలో రానున్న ప్రభుత్వంతో చర్చించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు కొరకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్నూరు కాపు కులస్తులకు ఎలాంటి అవసరాలు ఉన్న తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులకు ప్రత్యేక గుర్తింపు కొరకు నిరంతరంకృషి చేస్తానని తెలిపారు. అనంతరం మహిళలు, చిన్నారుల ఆటపాటలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ముందుగా మున్నూరు కాపు సంఘ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఖమ్మం జిల్లా మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు పారా నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. స్టేజిపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాంకర్ హావభావాలతో ఉర్రూతలూగించారు. చిన్నపిల్లల డ్యాన్సులు ప్రత్యేకంగా స్టేజిపై ఏర్పాటుచేసిన ఆటలు పాటలతో చిన్న పెద్ద తేడా లేకుండా సంతోషకరమైన వాతావరణంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొంత సమయాన్ని గడిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు గ్రామీణ మండల ప్రాంతాల పార్టీలకతీతంగా కుల బాంధవులు పాల్గొన్నారు.

## పోడెం వీరయ్య విజయలక్ష్యంతో భద్రాచలం కాంగ్రెస్ ప్రచార హోరు



**భద్రాచలం, నవంబర్ 26( మనం న్యూస్) :** భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈవీఎం ఎన్నికల నమూనాతో ఈ సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ, లంబాడీ కాలనీ లలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర మంత్రివర్యులు కోవాసి లక్మా, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ లు అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం గావించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. కరపత్రాలను పంచిపెట్టారు. ప్రచారం 2 రోజులే మిగిలిన కారణం గా ఆదివారం ఉదయం నుండే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటిటికీ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి పోదేం వీరయ్య కు చేతి గుర్తుపై ఓటేయ్యాలని విజ్ఞప్తి చేసారు. పెద్ద పెద్ద కాంగ్రెస్ జెండాలతో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ప్రచారంలో పాల్గొన్నారు. సరెళ్ల వెంకటేష్, సుధీర్, వరుణ్, మహిళా కార్యకర్తలు వసంతాల రాజేశ్వరి, సరిత, జగ్గా కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్.కె అజీమ్, కుంచాల రాజారాం, వసంతాల కళ్యాణి, రాసమళ్ళ రాము, జి.లక్ష్మణ్, సోంపాక నీరజ,పూదోట ప్రకాష్ రావు, తుమ్మల రాణి,అన్నం వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, సూదుల వీరస్వామి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పైనే ప్రజలకు విశ్వాసం ఉంది

## కొత్తగూడెం మున్సిపాలిటీలో ఎమ్మెల్యే వనమా

### ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదు



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 26 (మనం ప్రతినిధి)** : అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ పైనే ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని కొత్తగూడెం శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18,19,20,21,22 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని రాబోయే రోజుల్లోనూ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్ది అగ్రభాగంలో నిలుపుతానన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను సమకూర్చానని చెప్పారు. కిన్నెరసాని తాగునీటి పథకానికి రూ. 44 కోట్లతో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేసిన ఘనత తనకే దక్కుతుందని వివరించారు. 36 వార్డుల్లో 14ఆర్థిక సంఘం నిధుల రూ.13 కోట్లతో సీసీ రహదారులు,రాజీవ్ పార్కు అభివృద్ధి, క్రీడాకారుల కోసం ప్రాంగణాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో మొర్రేడు పర్వాక ప్రాంతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని 35 కోట్లతో నిధులు మంజూరు చేసి వారికి ఇబ్బంది లేకుండా చేయగలుగుతున్నామని తెలిపారు. మున్సిపల్ ప్రతి వార్డులో కౌన్సిలర్ల చొరవతో ఎప్పటి సమస్యలు అప్పుడు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. కొత్తగూడెం రామవరంలో వంద పడకలతో మాతా శిశు కేంద్రం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నేడు ఖరీదైన వైద్యం అందుతుందన్నారు. మాతా శిశు మరణాలు జరగకుండా ఎంసీహెచ్ ఆసుపత్రిలో టిఫా స్కానింగ్ ను కూడా అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని దీని ద్వారా ఎంతో మంది మహిళలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదేవిధంగా 4 కోట్ల వ్యయంతో రేడియాలజీ హబ్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని వనమా వివరించారు. రోగులకు సిటీ స్కాన్, మామోగ్రామ్. ఎక్సరే, టుడీ ఎకో పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత తనదేనన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో 100 మంది వరకు ఇక్కడ డయాలసిస్ చేసుకునే వెసులుబాటును తన హయాంలో కల్పించాలని చెప్పారు. పట్టణాలు, పల్లెల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకోని గ్రామాలు,పట్టణాలు నేడు కళకళలాడుతున్నాయని తెలిపారు. బీడు భూములకు సాగు నీరు, 24 గంటల కరెంట్ లేక రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని నేడు అలాంటి బాధలు లేవని, ఎటుచూసినా చుట్టూ నీరు పంట పొలాలు కనిపిస్తున్నాయని కొనియాడారు. ప్రతిపక్షపార్టీల నాయకులు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మవద్దన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని కేసీఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతుందని ఆయన ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఇంటా ప్రతిఒక్కరికి వివరించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఎంతో మంది వృద్దులు, వికలాంగులు, వితంతువులకు ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే ఎక్కువ మొత్తంలో పెన్షన్లను ఇస్తున్నారని అన్నారు. ప్రజలే దేవుళ్లుగా భావించిన సీఎం కేసీఆర్ ప్రతి సంక్షేమ పథకాన్ని ఇంటింటికి అందిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. ప్రజల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వస్తున్నానని ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి,కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలో కదం తొక్కిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ శ్రేణుల; భారీ బైక్ ర్యాలీ



**చర్ల, నవంబర్ 26 (మనం న్యూస్ ) :** చర్ల మండలంలో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండల వ్యాప్తంగా భారీ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈనెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్న పోదెం వీరయ్య. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పర్ణశాల రాళ్లగూడెం నుంచి కుదునూరు, తేగడ గ్రామాల మీదుగా చర్ల, కోయ్యూరు,సుబ్బంపేట పరిసర గ్రామాల్లో వేలాదిమంది కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ప్రచారానికి విచ్చేస్తున్న పొదెంకు;ఘనంగా ఆయా గ్రామాల ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార బైక్ ర్యాలీ విజయవంతం కావడంతో ఆ పార్టీ శ్రేణులలో జోష్ నెలకొంది. రాళ్ళగూడెం గ్రామం వద్ద మహిళలు పూలమాలలతో స్వాగతం పలికి సత్కరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జనం తమ ప్రియతమ నేత వెంట ఉండి జేజేలు పలుకుతూ హస్తం గుర్తుకే తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో వీరయ్యను గెలిపించాలని కోరారు.;ఈ సందర్భంగా పోదెం వీరయ్య మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల హామీలను విస్మరించారని,ఆ పార్టీ పాలనలో ఏ వర్గ ప్రజలు కూడా సంతృప్తి చెందలేదని విమర్శించారు. నియంత మాదిరిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ కు ఈసారి ప్రజలు ఓటు అనే ఆయుధంతో ఓడించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు పెద్దపీట వేస్తుందన్నారు. యువకులంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి, జడ్పిటిసి ఇర్పా శాంతా, ఎంపీటీసీ లు మడకం పద్మ, తాటి జ్యోతి, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, జవ్వాది రవికుమార్, బండారు రామకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ(ఆర్కె), చీమకుర్తి వీరభద్రం, సుందరి సురేష్, గుండె పూడి సతీష్, విజయ నాయుడు, తోట మల్ల వరప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభినవ అభిమన్యుడు బుడగం శ్రీనివాస్

## రాజకీయ సమీకరణాలను చేదిచటంలో దిట్టా

## విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై పట్టు

## వివాద రహితుడు అనే ముద్ర



**భద్రాచలం, నవంబర్ 26 ( మనం న్యూస్) :** అతను కాంగ్రెస్ పార్టీకి వీరాభిమాని, మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ నేపథ్యం గల కుటుంబం. రాష్ట్ర, దేశ నాయకులతో పరిచయాలు కలిగిన వ్యక్తి, భద్రాచలం పట్టణంలో జరిగిన ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ రావడానికి గల కారణం అతనే ,అందుకే అతనిని అన్ని పార్టీల నాయకులు అభినవ అభిమన్యుడు అని పిలుస్తారు. ఇప్పటికే పాఠకులకు అర్థమయ్యే ఉంటుంది. కానీ ఈ అభినవ అభిమన్యుడు కమ్యూనిస్టుల కంచుకోటైన భద్రాచలం నియోజవర్గంలో పట్టణంలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి అధిక మెజార్టీ వచ్చేదాంట్లో తీవ్రంగా కృషి చేసేవాడు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలతో పాటు శ్రీనివాస్ వివాదాలకు దూరంగా ఉండటం కూడా కాంగ్రెస్ పార్టీ పట్టణంలో అధిక మెజార్టీ సాధించేందుకు ఇదొక కారణం కూడా అయింది. సీనియర్ నాయకులను కలుపుకుంటూ పోతూనే తన మార్కును చూపిస్తూ రాజకీయాలు రాణిస్తున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయి నాయకులతో ఉన్న పరిచర్లతో కాంగ్రెస్ పార్టీని భద్రాచలం నియోజకవర్గం లో ఇప్పటికి నాలుగుసార్లు గెలిపించుకోవడం జరిగింది.

# సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు... బీఆర్ఎస్ దించే నాయకుడు లేడు..

## దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు తెలంగాణలోనే బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది

## నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశా, మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి...

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు





**కరకగూడెం, నవంబర్ 26 (మనం న్యూస్) :** కరకగూడెం మండలం వెంకటాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పాపాయి గూడెం, దేవనగరం, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, తొలిత పెద్ద ఎత్తున స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు మంగళహారతులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు,పోలెబోయిన వారి ఇలవేల్పు ముల్యారుడు వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు, రాష్ట్రంలో 10 ఏళ్లలో రైతులకు బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేశారన్నారు సీఎం కేసీఆర్ నాయకత్వంలో పినపాక నియోజకవర్గ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని మరోసారి ఆదరించాలని కోరారు పినపాక నియోజకవర్గంతో పాటు సంక్షేమంలో సీఎం కేసీఆర్ సహకారంతో అనేక బీటి సీసీ రోడ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు చెక్ డ్యాములు ఇంటింటికి త్రాగునీరు 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం ఒకటే అన్నారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు సోషల్ మీడియా సభ్యులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల కోరు కేసీఆర్

- తెలంగాణ ఉద్యమంలో సిపిఐ గణనీయ పాత్ర
- మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులు
- బిఆర్ఎస్, బిజెపి, ఈసి లు ఒక్కటే
- ఉద్యమానికి ఉస్మానియా పట్టు కొమ్మ
- కెసిఆర్ ఖబర్దార్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 26 (మనం ప్రతినిధి) :** ఆదివారం నాడు కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్ నందు సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ ఖమ్మం జిల్లాలో చేసిన ఆమరణ నిరాహార దీక్ష కు మద్దతు పలికింది సిపిఐ. నాటి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ ఉద్యమాన్ని తన బుజ స్కందాలకు ఎత్తుకొని కేసీఆర్ దీక్షను విజయవంతం చేసిన వ్యక్తి. ఆమరణ దీక్షలో ఉన్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు కు ప్రాణహాని ఉన్నదని పసిగట్టి నాటి ప్రభుత్వ అధికారులతో సంప్రదింపులు జరిపి ఆయన ఆరోగ్యం కొరకు విలువైన వైద్యం అందించుటకు ప్రత్యేక వైద్య బృందాన్ని ఏర్పాటు చేశారు. నాటి ఆయన ఆరోగ్య పరిస్థితులను అనుక్షణం పర్యవేక్షించారు. ఈ విషయాన్ని కేసిఆర్ పదేపదే ఎన్నికల సమయంలో నేను చావు అంచున వెళ్లి వచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదం. ఆ సమయంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగుస్తున్న సమయంలో కమ్యూనిస్టు పార్టీగా మా పాత్ర మేం పోషించాం. దేశ ఆర్థిక సామాజిక వ్యవస్థలను బ్రష్టు పట్టిస్తున్న బిజెపి పార్టీతో బిఆర్ఎస్ అంట కాగడం రాష్ట్ర ప్రజలను ఆలోచింప చేస్తున్న విషయం. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నాయకులు చేసిన పోరాటాలు గణనీయమైనవి అన్నారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ నేడు బిజెపి నాయకులకు గులాబీ చేస్తుందన్నారు. బిఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగులను మోసం చేస్తూనే వస్తుంది. ఉద్యోగాలు లేవు నియామక పరీక్షలు వాయిదాలు లీకజీ లు కోర్టు కేసులు లతో సాగుతూనే వస్తుంది. ధరికరాష్టమైన తెలంగాణ నేడు అప్పుల ఊబిలో మునిగిపోయింది. రైతుబంధు దళిత బంధు గృహలక్ష్మి బీసీ బందు లాంటి ప్రభుత్వ స్కీములు ప్రజలకు అందాలంటే ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులకు ముడుపులు ముట్టాల్సిందే అన్నారు. నాటి తెలంగాణ ఉద్యమ ద్రోహులైన కొంతమంది నాయకులకు నేడు మంత్రివర్గంలో చోటివ్వడం శో చనీయం. తెలంగాణ వద్దు అని లోపాయి కార ఒప్పందాలు చేసుకున్న ఆ నాయకులు నేటి తెలంగాణ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించడం పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు. బిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ చెంత చేరిన నాయకులపై నేడు జరుగు ఐటి దాడులు జరగడం వెనుక బిఆర్ఎస్ అధినేతదే పాత్ర అని ప్రజలకు తెలుసన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జిల్లాలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థులకు డబ్బు మూటలు పంపిస్తున్నారని అన్నారు. ఈ ఎన్నికల సమయంలో రైతుబంధు లాంటి ప్రభుత్వ స్కీములు అమలు చేయడం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. నోటి మాటలకే అమృతం. అభివృద్ధి పనులకు ఆమడ దూరం గా బిజెపి అగ్రనాయకత్వం వ్యవ హరిస్తుందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో పోటీ చేస్తున్న టిఆర్ఎస్ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులపై ఆయన అభ్యర్థులపై ఘాటు విమర్శలు చేశారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 26(మనం బ్యూరో):** పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌళిక సదుపాయాల కల్పన పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, ఆదివారం ఖమ్మం నగరంలోని జిల్లా అటవీ అధికారి, ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలు, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జగ్గయ్య మిల్లు ఏరియా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండలపరిషత్ అగ్రహారం ప్రాథమిక పాఠశాల, ధాంసలాపురం మునిసిపల్ కార్యాలయం, హార్వెస్ట్ ఉన్నత పాఠశాలలు సందర్శించి, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెయింటింగ్, టాయిలెట్ మిగులు పనులు పూర్తి చేయాలన్నారు. టాయిలెట్ ల వద్ద రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. టాయిలెట్స్ లకు సంబంధించి సూచిక బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన వెలుతురుకు లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రహరి గోడపై ఓటర్లను అవగాహనపరిచే పెయింటింగ్ లు వేయాలని అన్నారు. ఒకే లొకేషన్ లో ఎక్కువ పోలింగ్ కేంద్రాలున్న చోట క్రౌడ్ మేనేజ్మెంట్ కి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రవేశం, నిష్క్రమణ బోర్డులు ప్రదర్శించాలన్నారు. శిలాఫలకాలపై పేర్లు కప్పివుంచుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, సిసి కెమెరా ఎక్కడ బిగించాలో సరైన ఆలోచన చేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ గురించి బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పు లేకున్నా, ఓటరు లిస్టులో పేరుంటే, ఓటు వేయవచ్చని అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ మల్లీశ్వరి, సెక్టార్ అధికారులు కవిత, కుమార్, ఝాన్సీ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ దోపిడీ దారులను తరిమికొడదాం...

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య

**నేలకొండపల్లి, నవంబర్ 26(మనం న్యూస్):** ప్రత్యేక రాష్ట్ర సాధన పేరుతో సెంటిమెంట్ను రాజేసి, కోట్లాది మంది నిరుద్యోగులను, ఉద్యోగులను, రైతులను మభ్యపెట్టి తన పబ్బం గడుపుకున్న తెలంగాణ దోపిడీదారులను తరిమికొట్టి నియంతలను నీరులను గద్ది దింపుదామని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ తొలిమలి దశ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ తన నక్కజిత్తులతో తెలంగాణ ప్రజలను తన స్వార్థ ప్రయోజనాలకు వాడుకుంటూ వేలాది మంది అమర వీరుల త్యాగాల పునాదులపై తన రాజకీయ వైకుంఠపాళీ నిర్మించుకొని తెలంగాణ బిడ్డలను బలి తీసుకున్న దుర్మార్గుడన్నారు. దాదాపు దశాబ్దంన్నర నెత్తుటి పోరాటాలు చూసిన సోనియా గాంధీ, తమ ప్రభుత్వం తెలంగాణ ఇవ్వకుంటే ఈ నెత్తుటి ప్రవాహం ఇలాగే కొనసాగుతుందని భావించి, కేసీఆర్ రెచ్చగొట్టే వైఖరికి తెలంగాణ బిడ్డలు మట్టిలో కలిసిపోతున్నారని కలత చెంది, ఆంధ్రా లాబీయింగ్ను కాదని, తమ పార్టీకి రాజకీయం గా భారీ నష్టం వాటిల్లుతుందని తెలిసి కూడా ఆత్మహత్యల ప్రవాహానికి అడ్డుకట్ట వేశారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రానికి శ్రీకారం చుట్టి కోట్లాది ప్రజల ఆకాంక్షను నెరవేర్చారన్నారు. అప్పటి వరకు సెంటిమెంట్ను అడ్డం పెట్టుకొని రాజకీయ వ్యాపారం చేసిన కేసీఆర్ చేతికి తెలంగాణ ఒక బంగారు గనిలా దొరికిందన్న. మేక వన్నె పులిలా ఉన్న కేసీఆర్ను తెలంగాణ కోసం పోరాటం చేసిన నాయకుడుగా తెలంగాణ ప్రజలను నమ్మించారన్నారు. ఒక్క అమయాక ప్రజలే కాదు, కేసీఆర్ టక్కు టమారం, గజకర్ణ గోకర్ణ గారడీ మాటలకు మేధావులు, పెద్దలు కూడా సంయమనం పాటించారన్నారు. తెలంగాణ వచ్చిన తొలినాళ్లలోనే తన అసలు రంగు చూపించాడు కేసీఆర్ తన ప్రాభవం, వైభవం చాటుకొని తెలంగాణ ప్రజలను చిన్న చూపు చూడటం మొదలు పెట్టిన విషయాన్ని ప్రజలు గుర్తుపెట్టుకున్నారన్నారు. ఉద్యమకారుల ఊసే లేకుండా, తానొక్కడే తెలంగాణ కొట్లాడి తెచ్చినట్టు ప్రచారం చేయడం మొదలు పెట్టి దేవాలయాల మీద తన ఫొటోలు చెక్కించుకున్నాడున్నారు. సంక్షేమ పథకాలకు తన పేరే పెట్టుకుంటూ. తెలంగాణ కోసం ఉద్యమం చేసిన జయశంకర్ పేరు కానీ ఉద్యమకారుల ఉనికె లేకుండా చేశారన్నారు. వాళ్లపై మోపిన కేసులను ఎత్తేయకుండా వాళ్ల కోర్టుల చుట్టూ తిరుగుతుంటే పైశాచికానందం పొందుతూ తెలంగాణ కోసం ఆత్మబలిదానాలు చేసిన విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు చేసిన త్యాగాలు, పోరాటాలు మట్టిలో కలిపాడన్నారు. తెలంగాణ పోరాటం అంటే తన కుటుంబమని, తెలంగాణ అంటే తమ సొత్తు అన్నట్టుగా, ఆ సొత్తును తాను తన వారసులు అనుభవించడానికి అర్హులు అన్నట్టు నియంతృత్వ పోకడలతో పదేళ్లు తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పాలకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగరేద్దాం

## అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు ముద్ధం వీరారెడ్డి




**తొర్రూరు, నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించుకొని పాలకుర్తి గడ్డపై గులాబీ జెండా ఎగరవేస్తామని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డిలు ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో భారీ ర్యాలీ నడుమ ఈవీఎంలతో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని రాజకీయ పార్టీలు దేశంలో చాలా ఉన్నాయని, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇవ్వని హామీలు కూడా పేద ప్రజల కోసం రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబరాక్, 24 గంటల కరెంట్ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గద్దల శ్రీకాంత్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు గూడేల్లి ఎల్లయ్య, యాసారపు వెంకటేశ్వర్లు, యాకసోములు, బీరయ్య, పనికర ఉప్పలయ్య, పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించబోతున్న పాలకుర్తి ప్రజలు

- మార్పు ఖాయమంటున్న ఓటర్స్
- యశస్విని మామిడాల గెలుపు ఖాయంజ
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని కళావతి సోమయ్య దంపతులు



**తొర్రూర్, నవంబర్ 26 (మనం న్యూస్ ) :** పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య కళావతి దంపతులు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రం లోని 11వ వార్డ్ లో వార్డ్ అధ్యక్షుడు జంజిరాల మనోహర్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లను ప్రచారం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ... ఎర్రబెల్లి దయాకర్ రావు 40 సంవత్సరాల రాజకీయ జీవితానికి 26 ఏళ్ల యువతి యశస్విని రెడ్డి చెక్ పెట్టబోతుందని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో బీసీలు అన్యాయానికి గురవుతున్నారని, ఈ ఎన్నికల్లో పాలకుర్తి ప్రజలు దయాకర్ రావును ఓడించడం ఖాయం అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పాలకుర్తి ప్రజల కొరకు ఎన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న హనుమాండ్ల ఝాన్సీ యశశ్విని రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహిళా కావడంతో యువతి యువకులు మహిళా ఓట్లు నిరుద్యోగుల ఓట్లు గంప గుత్తగా కాంగ్రెస్కు పడనున్నాయని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తిలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, మంత్రి ఎర్రబెల్లి గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు పాలకుర్తి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపించడం ఖాయమన్నారు అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రజాసేవ కోసమే హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. కుమార్, రాంబాబు, రవి, సోమయ్య, అశోక్, చిన్న సోమయ్య, లొంక యాకయ్య, మోహిని రెడ్డి, నర్సయ్య, మహిళలు పాల్గొన్నారు.

# మహబూబాబాద్

## బిఆర్ఎస్వి ఓయూ జేఏసీ మద్దతు ఎర్రబెల్లికి

### ఓయూ జెఏసి కన్వీనర్ వేల్పుగొండ వెంకటేష్

**తొర్రూరు నవంబర్ 26 (మనం న్యూస్ ):** ఈరోజు తొర్రూరు మండల కేంద్రం పార్టీ ఆఫీస్ లో బిఆర్ఎస్వి మరియు ఓయూ జెఏసి విద్యార్థి సంఘాల తరపున పాలకుర్తి %ఔష్ట్రఐ% పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మద్దతుగా పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓయూ కన్వీనర్ డా,,వేల్పుకొండ వెంకటేష్ మాట్లాడుతూ ఈ నెల 30వ తారీఖున జరిగే ఎన్నికలలో విద్యార్థులు, యువకులు, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు ,కవులు కళాకారులు, కార్మికులు మరియు రైతులు ఎన్నికలలో పాల్గొని దయాకర్ రావు కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీత గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. జఎల్లవేళలు దయన్న అంటే నేనున్నా అనే నాయకుడు కావాలా? టూరిస్ట్ లాగా వచ్చిన వ్యక్తి కావాలా ? మీరు నిర్ణయించుకోవాల్సిన అవకాశం వచ్చింది. జకరోనా వ్యాధి వచ్చిన సమయంలో నియోజకవర్గంలో కరోన బారిన పడిన రోగులను ఆదుకోవడానికి దయన్న ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నా ప్రాణాల కంటే నియోజకవర్గ ప్రజల ప్రాణాలే ముఖ్యమని ఆనందయ్య మందు, రెమిడి ఇంజక్షన్లను మరియు మహిళలకు కుట్టు మిషన్లు మరియు డ్రైవింగ్ లైసెన్సులు ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ తరపున విద్యార్థులకు కోచింగ్ ఇచ్చి భోజన వసతి హాస్టల్ సౌకర్యాలను కల్పించిన నాయకుడు మచ్చ లేని దయన్న మళ్ళీ గెలిచి వస్తాడని అంటూ అంటే దయన్న అంటే డేవేలప్మెంట్. నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగించాలంటే దయన్న కారు గుర్తు పైన ఓటు వేసి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.పాలకుర్తి నియోజకవర్గాన్ని ఇంత అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎర్రబెల్లి దయాకర్ రావు ఎదురులేదు పాలకుర్తి %ఔష్ట్రఐ% పార్టీ కి తిరుగులేదు, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన కేసీఆర్ గారిని గెలిపిద్దామ ? ఉన్న సంక్షేమ పథకాలను తీసేసి రైతులకు మూడు




గంటల కరెంట్ ఇస్తామంటున్న కాగ్రెస్ ని గెలిపిస్తారా.?ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది విద్యార్థుల బలిదానాలు తీసుకున్న మరియు రైతు బంధు ధరణి వద్దు అంటున్న కాంగ్రెస్ ని గెలిపిద్దామ.?నియోజకవర్గ ప్రజల కష్టాల గురించి ఎండలో తిరుగుతున్న ఎర్రబెల్లి కి తెలుసా, ఏసీలో పుట్టి పెరిగిన యశశ్విని ఝాన్సీ రెడ్డి కి తెలుసా?స్కాములు చేసిన కాంగ్రెస్ కావాలా సంక్షేమ పథకాలు ఇస్తున్న పార్టీ కావాలా. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే పార్టీ అధికారంలోకి రావాలి. ప్రజల కోసం ఎళ్ళ వేళలా పరితపించే మన ఎర్రబెల్లి దయాకర్ రావు గారి కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకుందాం. కేసీఆర్ హైట్రిక్ సీఎం కొట్టడం ఖాయం దయాకర్ రావు గెలుపు ఖాయం అని తెలియజేస్తూ 30న చేతికి ఇంకుండాలి 3న మన చేతిలో పింక్ ఉండాలని బిఆర్ఎస్వి ఓయూ జేఏసీ నాయకులు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. సుధీర్ కుమార్, ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు జి.హరినాథ్,బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి వేల్పుకొండ రామకృష్ణ, బిఆర్ఎస్వి రాష్ట్ర యువజన నాయకుడు అందె రవి,కుమార్,రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గార్లలో కాంగ్రెస్ సునామీ



కిలోమీటర్ మేర జనసముద్రంలా మారిన గార్ల పట్టణం.



బంజారా కోలాటాల నృత్యాలతో మంగళ హారతులతో బ్రహ్మారథం పట్టిన ప్రజానీకం.

**గార్ల, నవంబర్ 26 (మనం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా సునామీ సృష్టించింది. గార్ల పట్టణానికి చేరుకున్న ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్యకు గార్ల పట్టణ ప్రజలు బంజారా సాంప్రదాయ నృత్యాలతో కోలాటాల నడుమ మహిళలు పెద్ద ఎత్తున చేరుకోని మంగళ హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక వెంగళరావు దిమ్మల వద్ద నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించిన రోడ్ షోలో కోరం కనకయ్యకు పార్టీ శ్రేణులు గ్రామ ప్రజలు మహిళలు త బ్రహ్మారథం పట్టారు. గిరిజన మహిళలు బోనాలు నెత్తిన బూని డప్పు చప్పుల నడుమ సాంప్రదాయ నృత్యాలతోరహదారి పొడవున్నా కోరం కనకయ్యపై ప్రజ లు పూల వర్షం కురిపించారు. గార్ల పట్టణ పురవీధుల గుండా స్థానిక నెహ్రూ సెంటర్ వరకూ రోడ్ షో కొనసాగింది. కాగా, రోడ్ షోకు అశేషంగా వచ్చిన ప్రజలు కార్యకర్తలు, నాయకులు అభిమానులతో, నెహ్రు సెంటర్ కూడలి మొత్తం జనంద్రాన్ని తలపించింది. అనంతరం ప్రజలను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ పదేళ్లు పాలించి తెలంగాణ ప్రజలను దోచుకు న్నది దాచుకున్నది సరిపోలేదా అని ప్రశ్నించారు. కమీషన్ల సంపాదనతో కోట్లు కొల్లగొట్టారని, పోరాడి తెచ్చుకున్న తెలంగాణను కమీషన్ల తెలంగాణ చేశారని, నాణ్యతలేని ప్రాజెక్టులు నిర్మించారని విమర్శించారు. మాయమాటలకు మోసపోవద్దని, మోసకారులను నమ్మితే నట్టేట మునిగినట్టేనని తనను ఆదరించి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం వాళ్ల నైజమని బీసీ బందు, దళిత బందు ఎంతమందికి ఇచ్చారో తెలపాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే చేయి గుర్తుకు ఓటేసి గెలిపిస్తే భూమిలేని పేదలకు సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామని, ప్రతి ఇంటికి కరెంట్ 200 యూనిట్లు ఉచితంగా ఇస్తామని, మహిళా సీజ్ ఖాతాల్లోకి రూ. 2500 వేస్తామని, గ్యాస్ సిలిండర్ రూ.500 ఇస్తామని రైతుబంద్ కింద కౌలుదారులకు ఏడాదికి రూ.15వేలు, ఉపాధి కూలీలకు రూ.12 వేల చొప్పున అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి విజయ సారథి, వైయస్సార్ టిపి ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు సుజాత మంగీలాల్, జడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ,మాజీ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రావూరి వెంకట్రామయ్య, భూక్యా నాగేశ్వరరావు, గార్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సిలాల్, ముల్కనూర్ ఎంపిటిసి మాలోత్ వెంకట్ లాల్ ,ఎంపీటీసీ సుజాత రామారావు, వివిధ గ్రామపంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజన్ సర్కారు తోనే అభివృద్ధి సాధ్యం.





**తొర్రూరు నవంబర్ 26 (మనం న్యూస్ ) :** బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం లో భాగంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో 10,11,12,16 వార్డుల్లో బీజేపీ అభ్యర్థి లేగా రాం మోహన్ రెడ్డి విస్తృత ప్రచారం చేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమగ్రాభివృద్ధి కేవలం బీజేపీ తోనే సాధ్యం అని తెలిపారు.డబుల్ ఇంజన్ సర్కారు తోనే సుస్థిర పాలన అందుతుంది అని, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలంటే, డబుల్ ఇంజన్ సర్కారు రావాలని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ గ్రాఫ్ రోజురోజుకూ పెరిగిపోతోంది అని, నిన్న తొర్రూరు పట్టణంలో బీజేపీ భారీ బైక్ ర్యాలీ కనీవినీ ఎరుగని రీతిలో జరుగడం నిదర్శనం అని తెలిపారు.ఈనెల 28వ తేదీన తొర్రూరు పట్టణంలో బీజేపీ భారీ బహిరంగసభ ఏర్పాటు చేయడం జరిగిందని, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గారు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గ బీజేపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా అధికార ప్రతినిధి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, ఎస్సీ మోర్చా మహబాద్ పార్లమెంటు ఇంచార్జీ అలిసేరి రవిబాబు, 10,11,12,16, వార్డు నాయకులు పైండ్ల రాజేష్,కాగు నవీన్,జలగం రవి,నూకల నవీన్, జగదీష్,రాజ్ కుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## సకలజనుల సౌభాగ్య తెలంగాణే బిజెపి ధ్యేయం...

### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ధారావత్ రవీంద్ర నాయక్.

**గార్ల, నవంబర్ 26 (మనం న్యూస్) :** సకలజనుల సౌభాగ్య తెలంగాణనే బిజెపి ధ్యేయమని ఇల్లందు నియోజకవర్గ బిజెపి పార్టీ అభ్యర్థి ధరావత్ రవీంద్ర నాయక్ అన్నారు. గార్ల మండల కేంద్రంలో ఆదివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు షోలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియంత దొరల పాలనకు స్వస్తి పలకాలంటే బిజెపి పార్టీని గెలిపించుకోవాలని సూచించారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం లో అన్ని రంగాల్లో వెనుకబాటుతనానికి గురైందన్నారు ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జస్వంత్ ఠాగూర్, బిజెపి పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోకన్వినర్ తోడేటి నాగరాజు, బిజెపి పార్టీ మండల నాయకులు బుచ్చిబాబు, దేవా జంపాల శ్రీను, కత్తి రాజేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు గిన్నారపు మురళి తారకరామారావు ,చిరంజీవి, అజ్మీర రాము, వీర్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్



**గూడూరు, నవంబర్ 26 ( మనం న్యూస్ ) :** మండలం గుండెంగ, తేజవత్ రామ్ సింగ్ తండా, వాగ్య తండా, గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా. గిరిజన సంక్షేమా శాఖ మంత్రి వర్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు, మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్ నాయక్ గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి గారు, %ఔష్ట్రఐ% పార్టీ రాష్ట్ర నాయకులు భీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి గారు,జిల్లా పరిషత్ కోప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం గారు, వైస్ ఎంపీపీ అరే వీరన్న గారు గూడూరు ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు కిషన్ గారు, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు బుక్క లక్ష్మణ్ గారు, నూకల సురేందర్, పెసరి శివ, కోడి రవి, చీకటి శ్రీనివాస్, చీకటి వీరన్న, భూక్య భాస్కర్, భూక్య జానూ, బాలు నాయక్, బానోత్ మధ్య, బోడ కమలి, రవి, బద్రియ, మరియు తదితరులు కార్యకర్తలు పాలొగొన్నారు.